స్థాపితము 1926 రిజిస్టరు నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 242 :: హైదరాబాద్, శనివారము 16 - 9 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

కాంతికిరణం ఉచ్చస్థాయి

న్యూయార్కు, సెప్టెంబర్ 15

కాంతికిరణం ఉచ్చస్థాయిని మిషిగన్ యూనివర్సిటీ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్తలు తొలిసారిగా చూడగలిగారు. కాంతిని ఇతోధిక శక్తిమంతముగా చేసే పరికరం లాసర్‌ను ఇటీవల వీరు కనిపెట్టారు. భూమికిచేరే సూర్యకాంతికంటే కోట్లరెట్లు శక్తిమంతమయిన కాంతిని ఈ లాసర్ విస్తరింప చేయగలదు. శాస్త్రీయ విజ్ఞానంతో పాటు ఈ పై స్థాయి (ఓవర్‌టోన్) కాంతి మూలముగా కమ్యూనికేషన్‌లలో నూతన విధానాల ఏర్పాటు చేయ వీలవుతుంది.

బుధగ్రహంనుంచి వచ్చే రేడియో సంకేతాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 15.

సూర్యునికి అతి దగ్గరగా ఉన్న బుధగ్రహంనుంచి [illegible] వస్తున్న రేడియో సంకేతాలను మిషిగన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. మరో నాలుగు గ్రహాలు- శుక్రుడు, కుజుడు, గురుడు, శని నుంచి వచ్చే ఇలాంటి సంకేతాలను కూడా కనిపెట్టారు. బెర్కిలీ (కాలిఫోర్నియా)లో జరిగిన ఇంటర్నేషనల్ అస్ట్రానామికల్ యూనియన్ శాఖాలకు 11వ జనరల్ అసెంబ్లీలో డాక్టర్లు డబ్ల్యు. ఇ. హోవార్డు, ఏ. హెచ్. బారెట్, ఎఫ్. టి. హడాక్ తెలియచేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికి బృహత్‌పథకం

కేంద్రానికి అందచేయ బోర్డు సంకల్పం

హైద్రాబాదు, సెప్టెం 15

రు. 91.12 కోట్లతో నిర్మింపబడే నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికయి సమగ్రమయిన దీర్ఘకాలిక బృహత్ పథకాన్ని సిద్ధంచేయుటకునాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు నిర్ణయించింది. ఈబోర్డుసమావేశంముఖ్యమంత్రిశ్రీసంజీవయ్యఅధ్యక్షతనజర్గింది

ఇట్టి పథకాన్ని సిద్ధంచేసి కేంద్రానికి అందించడంవల్ల ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని సమస్యల అదిబాగా అవగాహన చేసుకోవడానికి వీలవుతుందని భావింపబడుతున్నది.

ఈ ప్రాజెక్టువయి ఇప్పటి వరకు రు. 42 కోట్లు ఖర్చుచేయబడినవి. ఇందులో రు. 22. 67 కోట్లు డామ్ నిర్మాణంపయి రు. 19 కోట్లు కాలువల త్రవ్వకంపయిన వ్యయమైంది. 1961-62 లో ఈ ప్రాజెక్టుకై రాష్ట్రప్రభుత్వము రు. 9 కోట్లు కేటాయించింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణప్రగతి సమీక్షించి బోర్డు తన సంతృప్తిని ప్రకటించింది.

శ్రీ సేన్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెం 15

లావోస్ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్ సేన్ భారత ప్రభుత్వముతో సంప్రదింపులకై నిన్న న్యూఢిల్లీకి వచ్చారు. వచ్చే వారంలో ఢిల్లీమీదుగా ప్రయాణము చేయనున్న అమెరికా సంచార రాయబారి ఆవరిల్ హారిమన్ ఢిల్లీలో ఆగి లావోస్ పరిస్థితిపై ప్రధాని నెహ్రూతోను, రక్షణ మంత్రి కృష్ణమీనన్‌తోను కూడా చర్చిస్తాడట.

హారిమన్ ఢిల్లీకి వచ్చేముందు రంగూన్‌లో ప్రిన్స్ సౌవన్న ఫౌమాను కూడకలిసిమాట్లాడగలరని తెలుస్తున్నది

కటాంగా పోరాటం:

సమితి ప్రతినిధిని కలవడానికి షోంబే సంసిద్ధత?

పరిస్థితుల ప్రాబల్యం వల్లనే సైనిక చర్య జరిగిందని దాగ్ హామర్షెల్డు ప్రకటన

ఉభయ సేనలకు మధ్యతీవ్ర సంఘర్షణ

ఎలిజబెత్‌విల్లి, సెప్టెంబరు 15

గత రెండు దినాలుగా ఐక్యరాజ్య సమితి సేనలతో పోరాడుతున్న కటాంగా సేనలకు నాయకుడు కటాంగా అధ్యక్షుడునైన మోసే షోంబే ఎలిజబెత్‌విల్ లోని సమితి అధికారి గోనార్ ట్రిబ్రీన్‌ను కలిసి మంతనాలు జరుపడానికి ఇష్టపడుతున్నట్లు ఎలిజబెత్‌విల్ నుండి సమితి సైన్యాధ్యక్ష వర్గం ప్రకటించింది.

కటాంగాలో సమితి సేనలు సైనిక చర్యను ప్రారంభించగానే షోంబే ఎక్కడికో పరారీ అయిపోయాడు. పైగా గత రాత్రి షోంబే ఒక రేడియో ప్రసంగం ద్వారా తాను సమితిసేనలపై కటాంగా సేనల పోరాటాన్ని నడుపుతూ ఎలిజబెత్‌విల్ లోనే ఉన్నానని కటాంగా ప్రభుత్వం లొంగిపోలేదని తాను పరారీకాలేదని ప్రచారంచేసినట్లు తెలుస్తున్నది విదేశాల్లోని రెడియో లు ప్రసారాల్ని ఖండిస్తూ షోంబే కటాంగా ప్రభుత్వం కటాంగా ప్రజల మధ్యనే ఉన్నట్లు అన్నాడట.

కటాంగాలో ఒక అనుమతిని ఆయుధాగారంగా మార్చుకొని సమితి విని యోగిస్తుండడాన్ని కటాంగా డాక్టర్లు నిరసిస్తూ గతరాత్రి ఒక ప్రకటన చేశారట కూడా.

హామర్షెల్డు ప్రకటన

కటాంగాలోని విదేశీ శక్తులపై సమితి సైనిక చర్యలు తీసుకొనే వరకూ పరిస్థితులు వెళ్ళాయని పరిస్థితుల ప్రోద్బలంవల్లనే సమితి చర్య తప్పనిసరైందనీ ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు ఒక ప్రకటనలో తెలిపాడు.

కటాంగాలోని తీవ్ర పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ బెల్జియం విదేశాంగ మంత్రి పాల్ హెన్రిస్పాక్ పంపిన ఒక సందేశానికి జవాబిస్తూ హామర్షెల్డు యీ అభిప్రాయం వెల్లడించినట్లు తెలుస్తున్నది.

కటాంగాలోని ఐరోపీయులు వారి కుటుంబాలు క్షేమంగానే ఉన్నాయని సమితి అధికారి ప్రకటించారు కూడా.

కటాంగాలో సమితి సైనిక చర్య విజయవంతమైనప్పటికీ ఐక్యరాజ్య సమితి కేంద్రంలో అభిజ్ఞులు భావిస్తున్నారు- అయితే ఇప్పటికీ కూడా పోరాటం కొనసాగుతున్నందుకు మాత్రం కొంత ఆందోళన వెలువరించబడుతున్నది. ఐక్యరాజ్యసమితి తీసుకున్న చర్యపట్ల బ్రిటన్ ప్రాతికూల్యం తెలిపిందిగాని ఆ అభిప్రాయాన్ని మరెవ్వరూ బలపరచకపోవడంకూడా అభిజ్ఞులు గమనించారు.

జోడాట్‌విల్ వద్ద పోరాటం

ఎలిజబెత్‌విల్‌కు ఆగ్నేయంగా 80 మైళ్ల దూరాన ఉన్న జోడాట్‌విల్‌లోకూడా సమితిలోని ఐరిష్ సేనలకు కటాంగా సేనలకు మధ్య తీవ్ర పోరాటము జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఎలిజబెత్‌విల్ నుండి సమితి సైన్యాధ్యక్షవర్గం సహాయం పంపినప్పటికీ వాటిని మధ్యలో కటాంగాదళాలు నిలిపివేసినట్లు తెలియవచ్చింది.

లియోపాల్డువిల్‌లో సమితి ఉన్నత కార్యదర్శి సైనిక సలహాదారు బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖ్యేతో సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు నిరంతర చర్చలు కొనసాగిస్తున్నాడు. సమితి చర్యకు దక్షిణాఫ్రికా కూడా ప్రాతికూల్యం తెలిపింది. అయితే దీనికి వర్ణవివక్షణ విధానం మూల కారణమనికూడా అభిజ్ఞులు భావిస్తున్నారు. రోడీషియా అధికార వర్గానికీ, దక్షిణాఫ్రికాకు ఐక్యరాజ్య సమితి అంటే ఆఫ్రేషియా రాజ్యాల ఆధిపత్య సంస్థ అనే భావం ఉన్నందున యీప్రాతికూల్యము ప్రకటింపబడుతున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర కాంగో పరిపాలనా ప్రతినిధి

సమితి దళాలచే ఆక్రమింపబడుతున్న కటాంగాలో కేంద్ర కాంగో ప్రభుత్వం తరపున పరిపాలనాధికారాన్ని చేపట్టడానికి ఎగిడి బాక్లీ-డేవిడ్సన్ నియమింపబడ్డాడు. ఈతడు లుముంబా వర్గీయుడు. ఇప్పటివరకూ కటాంగా రాష్ట్రం పాశ్చాత్యానుకూల రాష్ట్రంగా ఉన్నందున లుముంబా వర్గీయు ఇప్పుడు దాని-పరిపాలనాధికారి కావడం పాశ్చాత్య రాజ్యాల్లో కొంత నిస్పృహకు కారణం కాగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

సమితి ఐరిష్ దళాలతో పోరడడానికి వెయ్యిమంది కొండజాతి వీరుల్ని కటాంగా ప్రభుత్వం నియోగించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. జోడాట్‌విల్ ప్రాంతపు పోరాటంలో కనీసం ఐదుగురు ఐరిష్ సైనికులు చనిపోయారని తెలుస్తున్నది. చనిపోయిన వారిసంఖ్య ఇంకా ఎక్కువేనని ఎలిజబెత్ విల్‌లో అధికారులు భావిస్తున్నారు.

ఎలిజబెత్ విల్‌లో కూడా ఇరుపక్షాలవారూ తీవ్రంగాపోరాడుతూనే ఉన్నారని నేడు వార్తలందుతున్నాయి సమితి సైన్యాధ్యక్ష వర్గం కటాంగాలో సమితి బలాన్ని ఎక్కువ చేయడానికి ప్రయత్నాలుచేస్తూ అదనపు దళాల్ని తెస్తున్నది.

సమితిపై దాడికిఐరోపీయుల నాయకత్వం

కటాంగా దళాలతో కలిసి 30, 40 మంది ఐరోపీయులు పనిచేస్తున్నట్లు వారు సమితిపై తిరుగుబాటుకు కటాంగా దళాలకు నాయకత్వము వహిస్తున్నట్లు తెలియవస్తున్నదికూడా.

ఎలిజబెత్‌విల్ పోస్టాఫీసును మాత్రం భారతసేనలు కాపాడుతూనే ఉన్నాయి. రేడియో స్టేషన్‌నుండి సమితి సేనలు కటాంగా సేనలతిరుగుదాడి అనంతరం ఖాళీచేయవలసివచ్చిందట. 21 మంది పోలీసుల శవాలు రేడియో స్టేషన్ వెలుపల పడి ఉన్నాయట.

వేలాది కటాంగా దళాలు ఎలిజబెత్‌విల్‌కు ప్రయాణమై వస్తున్నట్లు కటాంగా వర్గాలు చెబుతున్నాయి.

అమెరికా మద్దతు

కటాంగాపై సమితి చర్యను అమెరికా పూర్తిగా బలపరుస్తున్నట్లు వాషింగ్‌టన్ నుండి అభిజ్ఞరాజకీయ వర్గాలవారు తెలుపుతున్నారు. కాంగో సుస్థిరతకు కాంగోసమైక్యత అవసరమని అమెరికా స్టేట్ శాఖ ప్రకటించి ఉంది. షోంబేకు ఏమీమద్దతు ఇవ్వకుండా కేంద్ర కాంగో ప్రభుత్వములో కటాంగాప్రధానపాత్రవహించడం అవసరమనిస్టేట్ శాఖ పేర్కొన్నది

సమితి సైనికులపై కటాంగా విమాన దాడి

లియోపాల్డువిల్లి, సెప్టెం 15

జాడాట్ విల్లిపద్ద కటాంగా దళాలతో పోరాడుతున్న సమితి ఐరిష్ సైనికులపై కటాంగా ఫైటర్ విమాన మొకటి రెండు బాంబులు వేసింది. జాడాట్‌విల్లికి వివిధ స్థావరాల నుండి సమితిసైనికులు పంపబడుతున్నారు. కటాంగా హైకమిషనర్‌గా కాంగో కేంద్ర ప్రభుత్వంచే నియమింప బడిన ఎగిడి బాక్లి డేవిడ్‌సన్ ఎలిజబత్ విల్లికి వచ్చాడు.

కటాంగా నాయకుడు షోంబే ఎలిజబత్‌విల్లికి తిరిగివచ్చి తన నివాస గృహంలో చేరాడని కటాంగా సైనికులచే ఆదిరడింప బడుతున్నదని తెలుస్తున్నది.

వాణిజ్య పారిశ్రామిక రంగాలలో మార్కెట్ కమిటీలు

ప్రముఖస్థాన మాక్రమిస్తాయని వ్యవసాయశాఖ మంత్రి ఆశాభావం

హైదరాబాదు, సెప్టెంబరు 15

మార్కెట్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు శాఖాధికారుల రెండురోజుల సమావేశాన్ని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న ప్రారంభించారు.

ఉభయశాసనసభలకు చెందినసెలెక్టు కమిటీ ముందు వున్న రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి పశుసంగ్రహణ మార్కెట్ బిల్లును పరిశీలించుటకై యీసమావేశమే ఏర్పాటు చేయబడినది. బిల్లును రూపొందించుటకు అవసరమయ్యే నిబంధనలు మొదలైన వాటిని యీ సమావేశంలో సూచించటం జరుగుతుంది.

సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చేసిన ప్రసంగంలో వ్యవసాయ కూలీలకు కనీస ప్రాతిపదిక వేతనాలను నిర్ణయించటం జరిగిందన్నారు.

ఎరువులు వ్యవసాయమునకు అవసరమయ్యే వస్తువుల ధరలు పెరిగినందువల్ల రైతులు పండించేపంటలకు సరియైన ప్రతిఫలం రాబట్టుటకై తగు చర్యలు తీసుకోబడ్డాయని వీనిదృష్ట్యా యేర్పాటైన క్రమబద్ధమైనమార్కెట్లు నెలకొల్పుటకు వ్యవధి తీసుకొంటుందని ఆయనపేర్కొన్నారు.

రాష్ట్రంలోని మార్కెట్ సంస్థ వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యఅడవులు, కుటీరపరిశ్రమలు సహకార శాఖలకు సంబంధించిన ఒకకేంద్రఏజన్సి సంస్థగా మాత్రమే కాక ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళిక కార్యక్రమాలను పరిశీలించి (మార్కెటు పరిస్థితులను అవగతం చేసుకొని) నిర్ణయించుటలో వాటికిసలహాలిచ్చి సహకరించుటద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు సంబంధించిన భోగట్టాను తెలుపగల సమాచార కేంద్రంగా రూపొందే రోజురాగలదన్న ఆశాభావాన్ని వ్యవసాయ మంత్రి వ్యక్తం చేశారు.

మార్కెటు తీరుతెన్నులు, వినిమయ చార్జ (కొనుగోలుదార్లు) ప్రాధాన్యం మొదలైనవాటిని గురించి సమగ్రమైన శాస్త్రీయ పరిశోధన జరుగవలసిన అవసరమున్నదని ఆయన అన్నారు. సమావేశానికి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు అధ్యక్షత వహించారు. ఆయన చేసిన ప్రసంగంలో క్రమబద్ధం చేయబడ్డ యీ మార్కెట్లు సమర్థంగా పనిచేయవలసిన అవసరమున్నదన్నారు. రేపు రాబోయే బిల్లుకు అవసరమయ్యే రూల్సును సమావేశంలో సూచించటం జరుగుతుందని వీటిని అమలు పరచటంపై యీమార్కెట్లు పనిచేయుట మాధారపడివుంటుందన్నఅభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఈకార్యక్రమం ప్రారంభం కావటానికి ముందు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి, విశ్వనాథరెడ్డి వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి సమావేశానికి హాజరైన ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ఆరాష్ట్ర మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ యం ఏ. బేగ్. వందనసమార్పణ చేశారు.

కృశ్చేవ్-కెన్నడీలకన్నముందుగా

గ్రోమికో, రస్క్ సమావేశంలో బెర్లిన్ చర్చలు

సమితిసర్వసభ్య సమావేశం సందర్భంగా ప్రాతిపదిక ఏర్పాటయ్యే అవకాశం

మాస్కో, సెప్టెంబర్ 15

జర్మనీ, బెర్లిన్ తదితరసమస్యలపై రష్యావిదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో, అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌తోమంతనాలకు సంసిద్ధంగానే ఉన్నట్లు గత రాత్రి ప్రకటించ బడింది. పరస్పర చర్చలకు కెన్నడీ, కృశ్చేవ్‌లు కూడా సుముఖత్వాన్ని వెల్లడించారు. అయితే తమ చర్చలకన్న ముందు ఉభయ విదేశాంగ మంత్రులూ సమావేశమై చర్చించాలని కెన్నడీ సూచించాడు.

కెన్నడీ సూచన అనంతరమే గ్రోమికో సంసిద్ధత మాస్కో నుండి గత రాత్రి ప్రకటించ బడింది. సమితి సర్వసభ్య సమావేశానికి రష్యా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగల గ్రోమికో సమితి సమావేశాల సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌తో చర్చలకుపూనుకోగలడట

నిన్ననే వాషింగ్టన్‌లో బెర్లిన్‌సమస్యపై బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ అమెరికాల విదేశాంగ మంత్రులు చర్చలుజరుపడం ప్రారంభించినపిమ్మట యీ గ్రోమికో - రస్క్ చర్చలవార్త మాస్కోనుండి వెలువడింది.

జర్మనీసమస్య పరిష్కారానికి ఎప్పుడయినా సరే సమావేశానికి తన ప్రభుత్వం సంసిద్ధమేనని అయితే ఈచర్చలు జర్మన్ శాంతిసంధిని ఆలస్యం చేయడానికి సాధనంగా మారడము కూడదనీ కూడా రష్యాప్రధాని నికిటాక్రుశ్చేవ్ నిన్న ఒక ప్రకటనలో తెలిపాడు. బ్రస్సెల్స్‌లో నిన్న ప్రారంభమయిన నాటో పార్లమెంటరీ యూనియన్ సమావేశానికి కృశ్చేవ్ పంపిన సందేశంలో ఆ అభిప్రాయం తెలుపబడింది.

...—

"ప్రత్యూష ప్రణాళిక" ననుసరించి వెలువడిన మొదటి సంపుటి "పెండ్లిపరీక్ష" ఆవిష్కరణోత్సవము ఆదివారం, సెప్టెంబరు 17, సాయంత్రము గం. 4 30 లకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో. శ్రీ డా దివాకర్ల వెంకటావధాని అధ్యక్షతన జరుగుంది.

కోరు కొండలోని సైనిక పాఠశాల

రు. 26 లక్షల మేరకు ప్రభుత్వ ఆర్థికసహాయం

హైద్రాబాదు, సెప్టెం 15

విజయనగరం సమీపంలోని కోరుకొండలో ప్రారంభించబడే సైనిక పాఠశాలకు సాన్‌రిక రింగ్ ఖర్చుల క్రింద రూ. 26 లక్షలను రాష్ట్ర మంత్రి మండలి నేడు మంజూరుచేసింది. మంత్రి మండలి సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యఅధ్యక్షతవహించారు.

విజయనగరం మహారాజ కుమార్ సర్ విజయా పాఠశాల కొరకు విరాళముగా యిచ్చిన సొధాన్ని అభివృద్ధి చేయుటకయి యీ మొత్తం వినియోగించబడుతుంది. ఈ విద్యా సంస్థలో ప్రస్తుతానికి 2 వందలమందికి ప్రవేశం కల్పించబడుతుంది. తర్వాత యీ సంఖ్యను 5వందలకు పెంచటం జరుగుతుంది ఇందులో చేరేవారి వయస్సు 11 నుంచి 17 యేండ్ల మధ్యవుండాలి. దీనిలో చేరేపిల్లలకు వారి ప్రతిభనుబట్టే ప్రవేశం యివ్వబడుతుంది. ఈ సందర్భంలో కులమత తెగలకు సంబంధించిన వివక్షత చూపబడదు.

ఈ పాఠశాలలో వున్న సీట్లలో 25 శాతము యితర రాష్ట్రములకు చెందిన విద్యార్థులకు ప్రత్యేకించబడతాయి. మిగిలిన 75 శాతము యీ రాష్ట్రానికి చెందిన పిల్లలకు యివ్వబడతాయి. ఇందులోచేరిన ప్రతిపిల్లవాడు సంస్థకు వార్షిక జీతం క్రింద రూ 19 వందలు చెల్లించవలసివుంటుంది ఈ సయినిక పాఠశాలకు తొలి ప్రిన్సిపాల్‌గా భారత నౌకాదళ అధికారి నొకరిని నియమించటం జరుగుతుంది.

పబ్లిక్ స్కూలు పద్ధతులలో యీ సంస్థ నిర్వహించ బడుతుందని ఇక్కడ చేరు విద్యార్థులకు గుర్రపు స్వారీ, ఈతలు, కేంబ్రిడ్జి ఇండియన్ పబ్లిక్ స్కూళ్ల పరీక్షలలోను తర్ఫీదు యివ్వబడుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. యీ సంస్థలోని విద్యార్థులకు అఖిలభారత స్థాయికి చెందిన విశాలదృక్పథం అలవడుటకు యితర రాష్ట్రములకు చెందిన విద్యార్థులకు దీనిలో ప్రవేశం కల్పించ బడుతుంది.

అంబాలా గురుద్వారాపై పోలీసులదాడి

లోన ప్రవేశించి 20మంది అరెస్టు

అంబాలా, సెప్టెం 15

ఇక్కడి మంజ్లి సాహెబ్ గురుద్వారాలోకిపోలీసులు జొరబడి కొందరు అకాలీలను అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన వారిలో సంత్‌జగత్‌సింగ్ నిర్మలకలరు వీరు అంబాలాజిల్లా అకాలీదళ ఉపాధ్యక్షుడు. అంబాలా పట్టణంలో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపైగల ఈ గురుద్వారాను తొలుత పోలీసులు చుట్టివేశారు దాదాపు 20 మంది పోలీస్ అదుపులోనికి తీసుకోబడినటులభావింపబడుతున్నది

గురుద్వార పరిబంధక కమిటీ అధ్యక్షుని కథనాన్ని అనుసరించి పోలీసులు కొన్ని పశ్చాలగూడా వశపరచుకున్నారు.

ఈ వార్త వ్యాపించగానే షరాఫ్ బజారులోని కొన్ని దుకాణాలు మూయబడినవి. పోలీసుల చర్యకునిరసనగా తెలుపుతూ సిక్కుస్త్రీలుపిల్లలు ఊరేగింపు తీశారు. రెండు నెలల కొరకు అంబాలాలో 144 సెక్షన్ పరివేశ పెట్టబడింది.

గాలిగూడా మార్కండేయ

భక్తసమాజంపద్ద నేటి రాత్రి 8 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ భాగవతార్ గారిచే "పద్మవ్యూహం" హరికథ చెప్పబడుతుంది.

బదరీనాథ్-కేదార్‌నాథ్ దేవాలయాలకు ఉద్యానవనాలు

నైనిటాల్, సెప్టెం 15

హిమాలయ పర్వతాల్లోని బదరీనాథ్ - కేదార్ నాథ్ దేవాలయాలచుట్టూ చక్కగా తీర్చి కట్టబడిఉన్న తోటలను అభివృద్ధి పరచేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది. యాత్రికులమార్గాలలో త్రాగునీటి సదుపాయాలు, ఆరోగ్యానికి సంబంధించిన అనేక సదుపాయాలు కూడా కలిగించేందుకు వీరు ప్రయత్నం చేస్తున్నారు. (నెఫెన్)

తారాసింగ్ సూర్యదేవ్‌ల స్థితి

అమృతసర్, సెప్టెం 15

తారాసింగ్‌కు మొలల బాధవల్ల నేడు కొంత రక్తం స్రవించి బలహీనముగా ఉన్నాడు. పరిస్థితి యథాప్రకారం ఆందోళనకరంగానే ఉన్నది.

యోగిరాజ్ సూర్యదేవ్ స్థితి గూడా ఆందోళన కరముగానే ఉన్నది.

1200 అసెంబ్లీ స్థానాలకు సోషలిస్టుపార్టీ పోటీ

హైజాబాద్, సెప్టెం 15

సోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు మొన్న ఇక్కడ సమావేశమై 1200 అసెంబ్లీ స్థానాలకు, 200 లోకసభ స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించింది అఖిలభారత ప్రాతిపదికపై పార్టీ పరిగణనకు కృషిచేయడానికి కూడా నిర్ణయించబడింది.

హంగెరీ ప్రధానిగా జానోస్‌కాదర్

వియెన్నా, సెప్టెం 15

హంగెరీ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి జానోస్ కాదర్ మొన్న ప్రధాని పదవిని డా. ఫెరంక్ మానిక్ నుండి స్వీకరించాడని బుడాపెస్టు రేడియో ప్రకటించింది. కాదర్, కృశ్చేవ్‌కు అతిసన్నిహితుడు.

ఇండోనీషియా విదేశాంగ మంత్రి మాస్కో ప్రయాణం

కృశ్చేవ్‌తో చర్చకు ప్రెసిడెంట్ సుకర్నో ఏర్పాటు

న్యూయార్కు, సెప్టెం 15

ఇండోనీషియాఅధ్యక్షుడు సుకర్నో ఆదేశముపై ప్రత్యేక చర్చలనిమిత్తం అకస్మాత్తుగా యీరాత్రి బయలుదేరి ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాండ్రియో మాస్కో వెళ్ళుతున్నాడు. ఆయన సోమవారంనాడు రష్యా ప్రధాని కృశ్చేవ్‌ను కలిసి చర్చలు జరుపుతాడు.

ఈ చర్చలు శాంతి ప్రయోజనాల నిమిత్తము ఏర్పాటు చేస్తున్నానని సుకర్నో గత రాత్రి విలేఖరులకు తెలిపాడు. నిన్న సుకర్నో అమెరికా అధ్యక్షుడు కెన్నడీతోను ఐక్యరాజ్యసమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు అడ్లాయ్‌స్టీవెన్సన్‌తోను చర్చలు జరిపిన అనంతరము సుబాండ్రియో మాస్కో ప్రయాణాన్ని గురించి తెలియజరిచాడు.

శ్రీ విశ్వేశ్వరయ్యకు 101 ఏండ్లు

బెంగుళూరు, సెప్టెం 15

డా: ఎం. విశ్వేశ్వరయ్యకు నేటికి 101 సంవత్సరాలు. వాణిజ్యవ్యాపారములలోని ప్రముఖులు మైసూర్ రాష్ట్ర మంత్రులు నేడు వీరి గృహానికి వచ్చి తమ అభినందనల అందజేశారు.

టర్కీలో మరణ దండనలు

ఇస్తాంబుల్, సెప్టెం 15

టర్కీ మాజీ అధ్యక్షుడు గెలాల్ బయర్, మాజీప్రధాని మెందెరస్‌లకు ప్రత్యేక న్యాయస్థానం మరణదండన విధించింది. మరో ఎనిమిది మంది మాజీ ప్రభుత్వ ఉద్యోగులకు గూడ మరణదండన విధింపబడింది.

ఘట్కేసర్‌లో వైమానిక శిక్షణ పాఠశాల

కేంద్రప్రభుత్వంచే త్వరలో యేర్పాటు

హైదరాబాదు, సెప్టెం 15

హైదరాబాదుకు 20 మైళ్ళ దూరములోవున్న ఘట్కేసర్‌లో వైమానిక శిక్షణ పాఠశాలను రు. 15 కోట్ల ఖర్చుతో త్వరలో నెలకొల్పుటకు భారతప్రభుత్వము నిశ్చయించింది.

కొత్తగా యేర్పాటు చేయబోయే యీ పాఠశాలకు 11 వేల యకరాల భూమి అవసరమై వున్నది. ఈ సందర్భములో 3 వేల యకరాల భూమిని ఉచితంగా యివ్వడానికి రాష్ట్రప్రభుత్వము అంగీకరించింది. మిగిలిన 8 వేల యకరాల స్థలాన్ని వైమానిక శాఖాధికారులు రు. 50లక్షలకు ఖరీదు చేస్తారు. ఈ శిక్షణా సంస్థను ప్రారంభించిన కారణాన దీనిలో పని చేయుటకు ఘట్కేసర్‌కు రాగల 7 వేల కుటుంబాలకు గృహవసతి చూపవలసి వుంది. (ఎ ఎన్. ఎస్.)

అక్టోబర్ 1న గుర్రపు పందాలు

ప్రధాని జాతీయ సహాయతా నిధికై

హైద్రాబాదు, సెప్టెం 15

ప్రధాని జాతీయ సహాయతా నిధికయి సికింద్రాబాదు రేస్ క్లబ్ అక్టోబరు 1వ తేదీన ప్రత్యేక "రేస్"ను ఏర్పాటు చేస్తున్నది.

ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కప్‌ను బహూకరిస్తారు. ఆరోజు ఖర్చులు పోను గుర్రపు పందెములపైవచ్చిన డబ్బు ప్రధాని జాతీయ సహాయతా నిధికయి యివ్వబడుతుంది.

చిమ్‌కో
బేబీ గ్రైప్ వాటర్
పిల్లల ఆరోగ్యమునకు నూతన పద్ధతి.
పసి పిల్లలకు సామాన్యముగా ఆపాదించు అన్ని విధములైన రోగములు వెంటనే నివారించ బడుటకు సరైన పాళ్ళలో తయారు చేయబడిన చింకో బేబీ గ్రైప్ వాటర్‌ను వాడండి.
తయారు చేయువారు:
ఎ. పి. ఐ. ప్రయివేట్ లిమిటెడ్ మద్రాస్
చిమ్‌కో కార్పొరేషన్
చింకో ట్రేడ్‌మార్క్ యజమానులు
మహబూబ్‌గంజ్, హైద్రాబాద్ (ఆం. ప్ర)
ప్రఖ్యాత కెమిస్టులు, జనరల్ మర్చంట్స్‌వద్ద లభించును.

డిప్టికలెక్టర్

మిర్యాలగూడ (నల్గొండ)

ఇట్లు వ్రాయునున్నారు. కొన్ని దినములనుండి కంటిబోడు వాడుచున్నాను. లోగడ వాడిన అద్దములు మార్చవలసి వచ్చినది చదువుటకు వ్రాయుటకు చాల ఇబ్బందిగా ఉండెను. ఈ తడవ డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్రపరీక్ష చేయించి కంటిబోడు ఎన్నుకొనుటకు నిర్ధారించితిని. అదే ప్రకారం 1960 జులై 4వ తేది డాక్టర్ గారి షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంషాహీ రోడ్ హైద్రాబాద్ పోయి లుఖ్మాన్ గారిచే పరీక్ష చేయించుకొంటిని. తన కర్మాగారము నుండియే ఒక బోడు చేయించిఇచ్చిరి. చాల అనుకూలముగా నున్నది. నేను షోరూంలో గడిపిన కొద్ది సమయములో డాక్టర్ గారి విధేయత రోగులతో వారి ప్రవర్తన నాకు చాల సంతోషము అనిపించినది. ప్రజలలో వీరి పలుకుబడి చాల అధికమని గ్రహించితిని. రోగులయెడ ప్రేమాదరాలు ప్రకటించును. నేత్రపరీక్షా నిపుణుల కుటుంబములోనివారు. మంచి నేర్పరి మూడు తరముల నుండి యీ నేత్ర చికిత్స చేయుచున్నారు. వీరి షోరూం ఏర్పాట్లు చూచి నాకు చాల ఆనందము కలిగినది. ఇందు పనిచేయు ఉద్యోగులు, పనివారు చాల క్రమశిక్షణతో మెలగుచుందురు. నిజానికి డాక్టర్ లుఖ్మాన్ గారు చాల దీర్ఘానుభవముగల నేత్ర పరీక్షా నిపుణులు. తన వృత్తిలో చాల ఖ్యాతిగలవారు. అవసరము గల ప్రజానీకము వీరి అనుభవమునుండి తప్పక లాభపడగలరని ఆశిస్తూ డాక్టర్ గారి పురోభివృద్ధికి వారి ఆరోగ్యమును ఆశిస్తున్నాను.

సం॥

మీరును మీ కంటి జబ్బుల నివారణకు కంటి అద్దములకొరకు దేశపు ప్రఖ్యాత నేత్ర నిపుణుని సేవను పొందండి.

నోట్:- స్త్రీలకు ప్రత్యేక వార్డా యేర్పాటు కలదు.

21 వ వారము!

ఈ సంవత్సరమునకు ఇంపైన వినోద రస చిత్రము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సంగమం

రాయల్ - హైద్రాబాద్

8 ఆటలు: 8-00, 6-15, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల

9 వ మహత్తర వారము

శాస్త్రీయమైన సంగీతముతో నిండిన సాంఘిక చిత్రము

ఎ. వి. ఎమ్స్:

ఛాయ

(హిందీ)

తా॥ అషాఫారెఖ్, సునీల్ దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్ ఛోటి, లలితాపావర్,

ప్రభాత్ - హైద్రాబాద్.

నేడు 8 ఆటలు: 2-45, 6-15, 9-30.

(Bahar)

నేడే

సా॥ 3-30 గం॥

ప్రత్యేక మ్యాటినీ.

బైజు బావరా

తా: మీనాకుమారి, భారత్ భూషణ్.

సంగీతం:- నౌషాద్.

బసంత్

హైద్రాబాద్.

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

14 సెప్టెంబర్ 1961

గురువారము

వరదలు

ప్రతి సంవత్సరమూ వర్షాకాలంలో దేశంలోని అనేక ప్రాంతాలు వరదలకు గురికావడం, దేశంలో తాత్కాలికంగా హడావుడి కనిపించడం పరిపాటి అయిపోతున్నది. వరదలు వెనుకబట్టిన తరువాత వరదల నష్టాలను గురించి పత్రికల్లో వచ్చిన వార్తలు కాలక్రమేణా మరువబడిన తర్వాత వరద నిరోధక శ్రద్ధకూడా వెనుకపట్టుతున్నట్లుతోస్తుంది. లేకపోతే ప్రణాళికల వెంట ప్రణాళికలు తయారవుతూ వాటితో వరద నిరోధానికి ఇన్ని కోట్లు అని కేటాయించబడుతూ, అవసరానైవేద్యంవలె వరద నిరోధక పథకాలను గురించిన ప్రకటనలు వెలువడుతూ ఉంటున్నప్పటికీ నదుల పొంగులూ వాటిఆగ్రహావేశాలూ ఆగిపోవడంలేదు.

భగవంతుడు ఒక్కరవ్వ యీ యేడాది ఆంధ్రప్రదేశ్‌ను కనికరించాడేమో అనుకుంటున్నాం. లేకపోతే సెప్టెంబరునెల వస్తున్నదంటేనే కృష్ణా, గోదావరీ తీర ప్రజలలో భయాందోళనలు పొరంభమౌతాయి. అప్పటికీ కృష్ణానది కొద్దిగా పరవళ్లు త్రొక్కనే త్రొక్కింది. కేరళ, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, బీహార్, గుజరాత్ రాష్ట్రాల్లో యీయేడాది వరదలు ప్రళయంగానే సంభవిస్తున్నాయి. వందలాది గ్రామాలు జలమయమైపోతున్నాయి. నాశనమయ్యే పంటలు నాశనమవుతూనే ఉన్నాయి. వరదలవల్ల తాత్కాలికాందోళన మాత్రమే అనుకోడం, వర్షాకాలం పోగానే వరదల మాట మర్చిపోవడం పనికిరాదు. వరదలు తాత్కాలికోపద్రవాలే అయినప్పటికీ వాటి వల్లఎంతగా జాతీయాస్తి నష్టమైపోతున్నదో గమనించాలి.

వరదలవల్ల నష్టపోయినవాళ్కి పాకలువేసుకోడానికికలపఇవ్వడం నాలుగువస్త్రాలు, నాల్గురోజులు అన్నదానం కలిపించడం అభినందనీయమైన కృషి అయినప్పటికీ వరదవార్తల ఉద్ధృతంవలని ఆందోళన మిగిలిన ప్రజలలో నశిస్తుందేమోగాని ఆ నష్టపోయిన కుటుంబాలు ఎంతవరకు కోలుకోగలుగుతున్నాయన్న ప్రశ్నకు జవాబు దొరకదు. వరదలు తగ్గిపోయినప్పటికీ యిలా యెన్నో కుటుంబాలు శాశ్వత దారిద్ర్యానికి గురవుతున్నాయి. వరదలవల్ల దేశంలో దరిద్రస్థితి పెరుగుతుండడం గమనార్హమైన అంశంగా ప్రభుత్వ దృష్టికి రావాలి.

అలాగే పంటలు ఎంతగానో నాశన మవుతున్నాయి. ఆ యేడాది శిస్తు మాఫీచేసినట్లు ప్రకటిస్తే వెంటనే ఆందోళన చల్లారవచ్చుగాక; నాశనమైన పంటలు దేశంలోని ఆహార కొరతను ఎంత అభివృద్ధి పరుస్తున్నాయో కూడా లెక్క వేసుకోవాలి. ఇందువల్ల పరోక్షంగా మన ఆహారధాన్యాల దిగుమతుల భారం ఎక్కువైపోతుంది. పైగా వరదలవల్ల కొన్ని నేలలకు పాటి మన్ను ఎక్కడం సంభవించినప్పటికీ కొన్నిచోట్ల భూసారం తొలగింపబడిపోవడం కూడా కద్దు. జాతీయ దృష్టితోగమనిస్తే యీ వరదలు మన ప్రణాళికా ప్రగతికి ప్రబలమైన ఆటంకంగా ఉన్నాయి. వరద సమయాల్లో అనారోగ్యస్థితి పెరిగిపోయి ప్రజల్లో అంటువ్యాధులు వాటి దుష్పరిణామాలు కూడా గమనీయార్హం కావలసిన అంశమే.

వరదలవల్ల ఉత్పత్తి దెబ్బతినడంలేదని కాని, పాడైపోయిన పంటలవిలువ అంతగా లేదనిగాని ప్రకటించినంత మాత్రాన వరదల నష్టాలు తగ్గజాలవు. ఒక్కఆహార సమస్యకేకాదు, ఆరోగ్యసమస్య, దారిద్ర్య నిర్మూలనా సమస్యకూ కూడా వరదలతో ప్రమేయం కలదు.

ప్రతి నదికీ ఒక పథకం చొప్పున వరద నిరోధానికి ప్రభుత్వం తలపోస్తున్నట్లు కేంద్ర మంత్రి ఈ మధ్య చెప్పిఉన్నారు. ప్రతిరాష్ట్రంనుండి యీనదీ పథకాలను రాబట్టి వాటినిపరిశీలించి, చర్చించి, సమీక్షించి, ఆర్థిక వ్యవహారాలపై సమతపడి, దేనికి ప్రాధాన్యమివ్వాలన్న విషయం పరిశీలనాంశ మైనప్పుడు అది తాడోపేడో తేల్చలేని గహనాంశంగా మారి - ఇలా వరదల నిరోధానికి సంవత్సరాలు పట్టేలోగా వరదలవల్ల సంభవించే జాతీయనష్టం ప్రణాళికలద్వారా ఆశించే జాతీయాదాయాభివృద్ధి కన్న ఎక్కువయి పోగల ప్రమాదం లేకుండా చూచుకోవాలి. వరదలకాలంలో తలపెట్టబడే పథకాలకు వరదల అనంతర కాలంలో జరిగే కృషి ఎలాంటిదో మళ్ళీ వరదలకాలం నాటికైనా ఫలితరూపం తాల్చకపోతే ఎన్నాళ్ళీ వరదలతో పోరాడడం? వరదల నిరోధంవల్ల సంభవించగల నష్టనిరోధం ప్రాతిపదికగా పరోక్షంగా జాతీయాదాయం పెరుగుతుంది కదా. అందుకని ప్రణాళికల్లో వరద నిరోధానికి వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకిస్తున్న ప్రాధాన్యం యివ్వడం అవసరం. ఆ వరద నిరోధక పథకాలకు రెడ్‌టేపిజం దోషంకూడా పట్టకుండా శ్రద్ధ వహించడమూ అవసరమే.

జాతీయ సాంకేతిక శిక్షణ వారం

పూనా, సెప్టెం 13

జాతీయసాంకేతిక శిక్షణ వారము ప్రప్రథమముగా భారతదేశములో సెప్టెంబరు 17,23 తేదీల మధ్య పాటిస్తారు ఈ ఆచారాన్ని డ్యూక్ ఆఫ్ ఎడింబరో, ప్రిన్స్‌ఫిలిప్ ఆస్ట్రేలియా సందర్శించినప్పుడుసూచించారు. ఇతడు సూచించిన విధముగా కామన్వెల్తులోని రాజ్యాలు యీ "సాంకేతిక శిక్షణ వారము"లో ప్రజలకు విద్యార్థులకు సాంకేతిక శిక్షణ జాతీయ ఆర్థిక విధానాలెలా తోడ్పడుతుందో తెలియజేసేందుకు ప్రయత్నంచేస్తాయి.

ఈ సాంకేతిక శిక్షణ వారం దేశములోని అన్ని ప్రముఖ నగరాల్లో పాటిస్తారు. వృత్తివిద్యావిధానంపైన సాంకేతిక విద్యా నిపుణులు దేశంలో



భారత ప్రధాని శ్రీ నెహ్రూ యుగోస్లావియా, రష్యాల పర్యటన ముగించుకొని గత సోమవారం నాడు ఢిల్లీ వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో స్వాగత మివ్వబడినప్పటి దృశ్యం.

బడుగుదేశాల నుండి ఎక్కువగా దిగుమతులు

పారిశ్రామికవంతమైన దేశాలకు శ్రీ మురార్జీ సలహా

ఆక్రా, సెప్టెం 13

బడుగురాజ్యాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలు పరిష్కారం కావాలంటే అధిక సహాయం మార్గం కాదనీ ఆదేశాలతో వ్యాపారం అధికం చేయబడాలనీ భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో అన్నారు.

ప్రారంభ సమావేశం అనంతరం కామన్వెల్తు ఆర్థిక మంత్రులు రహస్య చర్చలు ప్రారంభించారు.

పారిశ్రామికవంతమైన రాజ్యాలు బడుగు రాజ్యాల నుండి ఎక్కువగా వస్తువులు దిగుమతి చేసుకొంటూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని శ్రీ మురార్జీ తెలిపారు. ఈ సందర్భముగా వాణిజ్య వ్యాపార నిబంధనల్ని పారిశ్రామిక దేశాలు సడలించుకోవాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో బ్రిటన్ ఐరోపా ఉమ్మడి మార్కెటులో ప్రవేశించడం వల్ల ఏర్పడే సమస్య చర్చకుతగాలదు.

హెచ్. ఎస్. సి. పరీక్షలు

హైద్రాబాద్, సెప్టెం 13

తెలంగాణాప్రాంతములో హెచ్. ఎస్. సి హయ్యర్ సెకండరీ బహుళార్థ సాధక పరీక్షలు 1961 అక్టోబర్ 9వ తేదీనుండి జరుగుతాయి. పాఠశాలలద్వారా దరఖాస్తులు పంపిన అభ్యర్థులు హాలు టికెట్లు అయాపాఠశాలలకు వచ్చేవారములో పంపబడతాయి. అభ్యర్థులు తమ విద్యాసంస్థల నుండి హాలు టికెట్లు పొందే ఏర్పాటు తామే చేసుకోవాలి అభ్యర్థులకు నేరుగా హాలు టికెట్లు పంపబడవు.

ఎలాటిపాత్ర వహింపగలరో చూపించేటట్లు చిత్రాలను నిర్మించి ప్రజలకు చూపిస్తారు. పంచవర్ష ప్రణాళికలను అనేక పారిశ్రామిక కేంద్రాలలో చూపిస్తారు. ఉపన్యాసాలు, ప్రదర్శనలు మొదలయినవి ఏర్పాటు చేస్తారు గూడా.

అధ్యాపక యంత్రం

బ్రిటన్‌లోని పాఠశాలల్లో విద్యార్థులు అధ్యాపక యంత్రంతో పాటు ప్రయోగసామగ్రిగా తయారయ్యారు బ్రిటిష్ శాస్త్రపురోభివృద్ధి సంఘానికి యీ యంత్రంలోని రెండు రకాలు చూపించబడ్డాయి. యీ యంత్రం జాగ్రత్తలో ఉన్న విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు అట్టముక్కపయి వ్రాసి యంత్రంలో వేస్తారు. అప్పుడు వారు మీట నొక్కగానే సరియైన సమాధానం, దాన్ని గూర్చి వివరణము, ఎలా సరియైన సమాధానం వచ్చింది అంతావస్తుంది. ఈ యంత్రం కేవలం మానవత్వంలేని రాక్షసికాదని దీన్ని కనిపెట్టిన శాస్త్రజ్ఞులన్నారు. ఎన్నిసార్లయినా సరయిన సమాధాన్ని యీ యంత్రం తెలుపుతోందనీ మామూలు తెలివితెలుకల విద్యార్థులకు బోధించేదుకిది ప్రయోజనకారి అని వీరన్నారు.

తూర్పు పాకిస్తాన్‌పైన గ్రంథం

జనరల్ ఉమ్రావ్ ఖాన్ తూర్పు పాకిస్తాన్‌లో సైన్యాధిపతిగా తాను పొందిన అనుభవాలను పురస్కరించుకొని తూర్పు పాకిస్తాన్‌పయి ఒక గ్రంథం వ్రాస్తున్నారు. ఈ యిన తూర్పుపాకిస్తాన్‌లో ప్రథమ సైన్యాధిపతిగా నియమింపబడ్డారు. తరవాత రాష్ట్రంలో మార్షల్ లా పరిపాలకుడుగా నియమింపబడ్డారు.

ఈ గ్రంథం ముఖ్యంగా మానవుడు అతని పరిసరాలూ అనే విషయములపయి ఆధారపడి ఉంటూ, యితని తూర్పు పాకిస్తాన్‌లోని అనుభవాలతో కూడి ఉంటుంది. దాదాపు 300 పుటలు గల యీ గ్రంథం 1962 లో ప్రచురింపబడుతుంది. (నెఫెన్)

దురాక్రమణ దారులతో ప్రమేయమే అక్కరలేదు

శ్రీనగర్‌లో రక్షణ మంత్రి శ్రీకృష్ణమీనన్ ఉద్ఘాటన

శ్రీనగర్, సెప్టెం 13

భారత భూ భాగాల్ని ఆక్రమించుకొని ఉన్న వారెవరితోనూ సంప్రదింపులుగాని మంతనాలుగాని ఉండజాలవనీ ఇది భారత ప్రభుత్వ విధానమనీ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ బహిరంగసభలో అన్నారు.

నిన్న ఉదయమే శ్రీ మీనన్ శ్రీనగర్‌కు వచ్చారు. కాశ్మీర్ ఉత్సవాన్ని ఆయన బక్షీ స్టేడియములో ప్రారంభించారు.

దురాక్రమణ క్రింద ఉన్న ప్రాంతాలనుండి దురాక్రమణదారులు వైదొలగనిదే ఆదేశాలతో ఇండియా ఎట్టి స్నేహాన్ని పెట్టుకోదనీ ఎట్టి సంబంధాన్ని ఉంచుకోదనీ కూడా శ్రీ మీనన్ తన ప్రసంగములో అన్నారు. ఇండియా శాంతినే కాంక్షిస్తున్నది. అయితే ఆ శాంతికోసము సంఘర్షణను మాత్రము కోరడము లేదు అని ఆయన అన్నారు. కాని ఎవరయినా ఇండియాపై యుద్ధమే ప్రకటిస్తే ఆత్మగౌరవముగల ప్రజల వలె తప్పక ఆత్మరక్షణకు సంపూర్ణంగా కృషిచేస్తామని ఆయన స్పష్టపరిచారు. ఈ దేశములో ఒక్కజీవి బ్రతికి ఉన్నప్పటికీ దురాక్రమణకు ప్రతిఘటన ఉంటుందని ఆయన హెచ్చరించారు.

కాశ్మీర్ వ్యవహారములో తన వాగ్దానాలను మన్నించడానికే ఇండియా కృతనిశ్చయమై ఉంది. అయితే ఒప్పందాలేవయినా ఒక్కరికే చెందినవి కావలవు. ఒప్పందానికి చెందిన రెండో పక్షము కాశ్మీర్ విషయములో వారి వాగ్దానాలను అమలు జరుపలేదు అని శ్రీ మీనన్ ప్రస్తావించారు.

బాలల దినోత్సవం

భారత శిశుసంక్షేమ సంఘం ప్రకటన

హైదరాబాదు, సెప్టెం 13

మహాత్మాగాంధీ జన్మదినము సందర్భముగా ఎప్పటిమాదిరిలాగే అక్టోబరు 1 వ తేదీనగానీ లేక 2 వ తేదీనగానీ లేక వీలునుబట్టి ఆ వారములో ఏదో ఒకరోజునగాని బాలల దినోత్సవము, జాతీయ పర్వదినముగా 1923 సంవత్సరము నుండి ప్రతి యేటా జరుగుతున్నట్లుగానే యీ సంవత్సరం కూడా జరుపబడుతుందని భారత శిశు సంక్షేమ సంఘము హారు ప్రకటిస్తున్నారు. డాక్టరు అనిబిసెంటు, బాల్కాంజీబారల దినోత్సవాలు, ప్రపంచ బాలల దినోత్సవము కూడా అదే తేదిన జరుగుతాయి. కాబట్టి వీటన్నిటిని పురస్కరించుకొని బాలల అభివృద్ధికయి ఇతోధికముగా ప్రచారము జరుగునట్లుగా యీ ఉత్సవాన్ని జరుపాలని వారు విజ్ఞప్తి చేశారు.

దండమూడి పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైద్రాబాద్, సెప్టెం 13

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా దండమూడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బలిశేట్లి వెంకటేశ్వర్లును 1961 సెప్టెంబరు 16వ తేదీనుంచి సదరు పంచాయతీ అధ్యక్షుపదవినుంచి తొలగించడానికి స్థానిక పరిపాలనాశాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్రపతి పదవికి పోటీ

తిరిగి రాజేంద్రప్రసాద్ నిలబడితే జనసంఘం మద్దతు

హైదరాబాదు, సెప్టెం 13

బాబు రాజేంద్రప్రసాద్, మరల రాష్ట్రపతి పదవికి పోటీచేసే పక్షంలో భారతీయ జనసంఘము ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తుందని దక్షిణ ప్రాంతీయ జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావుజోషీ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

కేంద్ర రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ దేశములో యేనియోజక వర్గము నుంచి అయినా పార్లమెంటుకు పోటీచేయ సంకల్పిస్తే ఆయనకు జనసంఘ అభ్యర్థి పోటీ వుంటుందని శ్రీ జగన్నాథరావుజోషీ వెల్లడిస్తూ పార్లమెంటు రాష్ట్రాసెంబ్లీల అధ్యక్షులుగా వున్నవారి స్థానాలకు పోటీ పెట్టరాదన్న నియమాన్ని జనసంఘము ఆమోదించిందని అయితే పార్టీ అభ్యర్థులుగా గాక స్వతంత్రప్రతిపత్తితోనే పోటీ చేయాలన్నారు ఆయన. పంజాబ్ సూబా కొంకు మాస్టర్ తారాసింగ్ నిరాహార దీక్ష పూనుటవల్ల యేర్పడ్డ పరిస్థితులను పేర్కొంటూ పంజాబును యింకా విభజించాలన్న ప్రతిపాదనను జనసంఘము వ్యతిరేకిస్తున్నదని శ్రీ జోషి చెప్పారు. (ఎ. ఎన్. ఎస్.)

.....

ప్రజోప యోగకరమైన పనులే నిర్వహించాలి

ఉద్యోగులకు గవర్నర్ సలహా

కరీంనగర్, సెప్టెంబర్ 13

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, సెప్టెంబరు 10 వ తేదిన కరీంనగరం బహుళార్థసాధక ఉన్నత పాఠశాలలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్యోగులపరిపాలనా వ్యవహారాలల్లో జోక్యం కలిగించుకోవడం తమ పర్యటనోద్దేశంకాదనీ, వారి అభిప్రాయాలు ఆలోచనలను గురించి తెలిసికోవడమే తమ పర్యటనధ్యేయం అని అన్నారు. ప్రభుత్వోద్యోగులు, తమకు ఉపాధి కల్పించింది ప్రభుత్వం కాదనీ ప్రజలే తమకు ఉద్యోగం లభింపజేశారన్న సంగతిని విస్మరించరాదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు విశ్వాసపాత్రులై మెలగాలి, ప్రజలు వారికి అధికారాలు ఇచ్చారు. ప్రజోప యోగకరమైన పనులను మాత్రమే ఉద్యోగులు నిర్వహించాలి- అని గవర్నరు ఉద్ఘాటించారు.

వర్తకులకు విజ్ఞప్తి

తరువాతగవర్నరు, జిల్లా పరిషత్తు కమిటీ హాలులో జరిగిన వర్తకులూ, సహకారసంఘాలు, సాంఘిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య సముసార్జనలో మీరంతా గురుతరమైనపాత్ర నిర్వహించారు. స్వాతంత్ర్య పరిరక్షణకు కూడా మీరు అంతటి ప్రముఖపాత్రనే వహించాలి అనిఅన్నారు.

ఆరోజు సాయంత్రం గవర్నరురోజ్ టాకీసులో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగించారు. ప్రజలకుతమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం త్వరలోకలుగబోతున్నదనిచెప్తూ వారు సత్ప్రవర్తకులు, నిజాయితీ పరులు అయినవ్యక్తులనే తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలనిచెప్పారు.

రాత్రి సచార్ బహుళార్థ సాధక ఉన్నతపాఠశాలలో "ముషాయిరా"కు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌లో రంగుల కర్మాగారం

హైదరాబాదు, సెప్టెం 13

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాయలసీమలో ఒక సరియైన స్థలములో ఒక రంగుల కర్మాగారాన్ని స్థాపించే అవకాశాన్ని బ్లాన్స్ఫిక్సు తయారు చేయగల అవకాశాన్ని పరిశీలిస్తున్నది.

ఈ బ్లాన్స్ఫిక్సులతో ఫోన్ రంగు తయారు చేసేందుకు ఉపయోగిస్తుంది. ఈ కర్మాగారానికి సుమారు 50 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

స్థానికముగా బ్లాన్స్ఫిక్సు, బేరియం అనే రసాయన ద్రవ్యాల్ని తయారు చేసేందుకుగాను యంత్రాలకు, కర్మాగారాలకుగాను విరివిగా దరఖాస్తులు వచ్చాయి.

భారతదేశములో తయారయిన బ్రైట్ల మొత్తము ఆంధ్రప్రదేశ్‌లోనే ఉత్పత్తి చేయబడ్డవి. గత 25 ఏండ్లుగా ఆంధ్రదేశము యీ విశిష్ట స్థానాన్ని నిలబెట్టుకున్నది కడపజిల్లాలో జాతి నాజూకయిన తెలుపు, మంచుతెలుపు, తెలుపు, యితర వర్ణచ్ఛాయలలో రంగుల తయారుచేసే కేంద్రము 200 చదరపు గజాల స్థలములో ఉన్నది. సాలుకు యీ జిల్లా 67600 టన్నులు అందిస్తూ వచ్చింది. గతములో కడపలోను, తాడుపత్రిలోను రెండు రోలర్లతోటివి, మూడు రోలర్లతోటివి ఐనయిదు రేమండ్ మిల్లులను స్థాపించారు. అదనముగా ఐదు రోలర్లతో కూడిన మరి రెండు మిల్లులను కడప వద్ద స్థాపించేందుకు ప్రభుత్వం తీవ్రముగా ఆలోచిస్తున్నది.

త్వరలో రెండు సెల్యులోస్ ఆసిటేట్ కర్మాగారాలు

త్వరలోనే ఆంధ్ర రాష్ట్రములో పశ్చిమ గోదావరిజిల్లాలోని తణుకులోను, విశాఖపట్టణములోనూ రెండు సెల్యులోస్ ఆసిటేట్ కర్మాగారాలు నెలకొల్పబడుతాయి వీటికయి అనుమతులప్పుడే యిచ్చారు కూడా. పరిశ్రమ శాఖాధికారులకు ట్రాన్సాక్షన్లు, స్విచ్ గేర్లు, సర్కిట్ బ్రేకర్లు పుడ్ యీస్టు, ఎండ్రిల్ క్లోరిడన్ హెప్టాక్లోర్ తయారు చేసేందుకు గూడా అనుమతి యిచ్చారు.

(నెఫెన్)

ఇండియా ఎగుమతుల ప్రోత్సహించండి

విదేశాలకు రిజర్వుబ్యాంక్ గవర్నర్ విజ్ఞప్తి

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెం 13

భారతదేశ అంతరంగిక అవసరాలకు సహాయపడే విధముగా విదేశాలు తమ వ్యాపార విధానాల సవరించాలని ఇండియానుండి అధిక సరుకుల దిగుమతి చేసుకోవాలని రిజర్వుబ్యాంకు గవర్నర్ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ పారిశ్రామిక మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ అయ్యంగార్ భారతదేశము తన ఎగుమతులు పెరగాలంటే ప్రపంచ మార్కెట్ లో పోటీని నాణ్యతలోనే కాక ధరల విషయములో గూడా తట్టుకోగలుగాలని గ్రహించే ఉన్నదని ఐతే ప్రపంచ మార్కెట్‌లోనికి భారతదేశము అలస్యముగా ప్రవేశిస్తున్నందున దీనికి అభివృద్ధి చెందిన దేశాలు ఉదారంగా తోడ్పడాలని కోరారు.

సెప్టెంబరు 24 తేదివరకు తెరువబడియుండే యీ ప్రదర్శనలో అతి నైపుణ్యంతో వ్రాసిన శ్రీ కృష్ణమీనన్ చిత్రం ఒకటున్నది. ఇది యీయనలోన్నెండ్లక్రితం లండన్‌లో రాయబారిగా ఉన్నప్పటిది. ఇందులో భారతదేశంలోని నృత్యాలు, నృత్య సుందరుల చిత్రాలూ, సంగీత కళానిపుణుల చిత్రాలూ, ఆగ్రా, ఢిల్లీ, కరాచీలలోని దృశ్యాలూ, బెంగాల్లోని ఒకగ్రామము చిత్రం - యివన్నీ ఉన్నాయి.

(నెఫెన్)

శ్రీ మహారాణా ప్రతాప్ యువజన సంఘ యాజమాన్యాన గణపతిఉత్సవాలు రాంకోట్‌లోని మహాంకాళి మందిర్‌లో యీనెల 14వ తేదీ నుంచి 20 వ తేదీవరకు జరుగుతాయి. ఉత్సవ కార్యక్రమాలు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యీనెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారు.

శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యాన రాంకోట్‌లో గణేశఉత్సవసప్తాహం జరుగుతుంది. ఈ సందర్భంలో రోజూ సాయంత్రము లందు నృత్య నాటక ప్రదర్శనాలు నిర్వహించబడతాయి.

7 వసారి రష్యాఅణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, సెప్టెంబరు 13

నిన్నరష్యా మరో అణుసాధనాన్ని ప్రయోగించింది. ఇది రష్యా ప్రయోగించిన 7 వ అణ్వస్త్రం.

గుల్బాగ్ స్థానంలో కాంగ్రెసుకు పోటీలేదు

ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల ఉపసంహరణ కూడా

హైద్రాబాద్, సెప్టెం 13

గుల్బాగ్ మున్సిపల్ నియోజకవర్గము ఉప ఎన్నిక సందర్భముగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జయాచారి గెలుపు నాశాంక్షిస్తూ ఇరువురు స్వతంత్ర అభ్యర్థులు గులాబ్‌చంద్, వేంకటేశ్వరరావులు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు. శ్రీ జయాచారినే గెలిపించాల్సిందిగా వారు విజ్ఞప్తి ప్రకటన చేశారు కూడా.

ఈ ఇద్దరు అభ్యర్థులూ నిర్ణీతమైన గడువులో ఉపసంహరించు కోనందున పోలింగు మాత్రం 17 వ తేదీన జరుగుతుంది.

బెర్ట్రాండ్ రస్సెల్‌కు 7 రోజుల శిక్ష

లండన్, సెప్టెం 12

89 సంవత్సరాల తత్వవేత్త బెర్ట్రాండు రస్సెల్‌కు శాంతికి భంగం కల్గిస్తున్నాడనే నేరంపై రెండు నెలల జైలుశిక్ష వేయబడింది. ఈతని మెడికల్ సర్టిఫికెట్‌ను చూపిన ఆనంతరం మేజిస్ట్రేటు ఈశిక్షను 7రోజులకు తగ్గించాడు. అణ్వాయుధాలకు వ్యతిరేకముగా బైశాయింపు ప్రదర్శనల ఏర్పాటు చేస్తున్నారని ఈతనిపై ఆరోపింపబడింది.

రబర్‌పద్ద విమాన ప్రమాదం

77 గురు ప్రయాణీకుల మృతి

రబర్, సెప్టెం 13

ఏర్ ఫ్రాన్స్ కారవెల్ జెట్ విమానము గతరాత్రి రబర్ వెలుపల దట్టమైన పొగ మంచులో చిక్కుకొని ప్రమాదానికి గురై మండిపోయింది. ఈ విమానంలో 7గురు పిల్లలతో సహా 77మంది ప్రయాణీకులున్నారు.

వీరిలో ఒక్కరైనా బ్రతికినట్లు లేదని ఏర్ ఫ్రాన్స్ కేంద్ర కార్యాలయము ప్యారిస్ నుండి ప్రకటించింది.

ఎగ్జిబిషన్‌లో శ్రీకృష్ణమీనన్ చిత్రపటం

లండన్, సెప్టెంబరు 13

ప్రఖ్యాత ఆంగ్లవ్యంగ్యచిత్రకారుడు "ది స్టార్" అనే పత్రికలో బొమ్మలు గీస్తూ లండన్‌లోనిపాఠకులకు చిరపరిచితులైనవారు జెట్ విమానంపై 12 వెలపాటు భారతదేశం, పాకిస్తాన్, ప్రాక్పశ్చిమ ఆసియా, ఫార్ ఈస్టు దేశాలలో పర్యటించినప్పుడుఆచ్చటిదృశ్యాలను ప్రజల జీవితాలలోని సన్నివేశాలను చిత్రించారు.

లండన్‌లోని కామన్వెల్తు సంస్థ భవనంలో యేర్పరచిన "ఈస్టాఫ్ ఏడెన్" అనే ప్రదర్శనకు యీచిత్రాలను గుమిగూర్చారు.

సెప్టెంబరు 24 తేదివరకు తెరువబడియుండే యీ ప్రదర్శనలో అతి నైపుణ్యంతో వ్రాసిన శ్రీ కృష్ణమీనన్ చిత్రం ఒకటున్నది. ఇది యీయన లోన్నెండ్లక్రితం లండన్‌లో రాయబారిగా ఉన్నప్పటిది. ఇందులో భారతదేశంలోని నృత్యాలు, నృత్య సుందరుల చిత్రాలూ, సంగీత కళానిపుణుల చిత్రాలూ, ఆగ్రా, ఢిల్లీ, కరాచీలలోని దృశ్యాలూ, బెంగాల్లోని ఒకగ్రామము చిత్రం - యివన్నీ ఉన్నాయి.

(నెఫెన్)

తిరుపతి వ్యవసాయ కళాశాల

హైద్రాబాదు, సెప్టెం 13

రు. 29.40 లక్షల వ్యయంతో తిరుపతిలో మూడవవ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరి ఇచ్చినది. ఈ క్రొత్త కళాశాల వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంటుంది.

చేతిపనులలో పరిశోధన

హైద్రాబాద్, సెప్టెం 13

చేతిపనుల పరిశోధన - పన్నుగడల సంస్థ ఒకటి యిక్కడి స్థాపించే ఒకపథకానికి ప్రభుత్వము ఆమోదాన్ని తెలియజేసింది.

ఈ సంస్థ చేతిపనుల్లో క్రొత్త మార్గాలు, క్రొత్త పోకడలు నిరంతరాయముగా చూపిస్తూ ఉంటూ, వాడుకదారుల అభిమానపాత్రమయ్యేందుకు సాంకేతిక విషయాలలో అభివృద్ధిని చూపిస్తూ ఉంటుంది.

ఒకఅధికారుల్లో ముఖ్యుడైనవ్యక్తి దీన్నిగూర్చి ఇది చాలా పదేశమాత

ప్ర క ట న

యువ ప్రెస్ ప్రొప్రయిటర్ కోడలు ఆకస్మిక మరణమువల్ల నేటి నుండి 17-9-61 ఆదివారము వరకు (రెండు రోజులు కలుపుకొని) పై సంస్థ మూసియుండును

యు వ ప్రె స్,

పబ్లిక్ గార్డెన్ రోడ్, హైద్రాబాద్-ఆం. ప్ర.

ప్ర క ట న
(తె లం గా ణా జి ల్లా లు)

ఆంధ్ర ప్రదేశ్—పోలీసు సబార్డినేట్ సర్వీసు— కానిస్టేబిళ్ళ నియామకం- ప్రకటన (తెలంగాణా జిల్లాలు)

పోలీసు కానిస్టేబిళ్ళుగా నియమించబడడానికి గాను అభ్యర్థులకు 1. హైద్రాబాద్, 2. కరీంనగరం, 3. నిజామాబాదు, 4. ఖమ్మంమెట్టు, 5. ఆదిలాబాదు, 6. మహబూబ్‌నగరంలలోని జిల్లాపోలీసు ఆఫీసులలోనూ, 7. హైద్రాబాదులోని సిటీ ఆర్మ్డ్ రిజర్వు డిప్యూటీ పోలీసు కమిషనర్ కార్యాలయంలోనూ. 8. చాంద్రాయన్ గుట్టలోని ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీసు ఒకటవ బటాలియన్ ఆఫీసులోనూ, 9. మామ్నూర్‌లోని ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీసు నాల్గవ బటాలియన్ ఆఫీసులోనూ 1961 అక్టోబర్ 5 వ తేదీన ఉదయం 10-00 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.

2. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరగునప్పుడు తమ వెంట నిరూమానికై దరఖాస్తులు తేవడంతోపాటు ముల్కీ సర్టిఫికెట్, వయస్సు, విద్యార్హతలను తెలుపు సర్టిఫికెట్ల అసలు ప్రతులను తేవలెను.

3. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలకు తక్కువ వుండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినప్పుడు 34అంగుళాలకు తగ్గకుండా ఉండి, కనీసం రెండు అంగుళాలు పెంచగలిగి వుండాలి. అభ్యర్థులు III వ ఫారం లేదా VIIIవ స్టాండర్డ్ వరకు చదివివుండి, ఉద్యోగం చేయదలచిన జిల్లాలో వాడుకలోఉన్న భాషను చదవగలిగి, వ్రాయగలిగి వుండాలి హైద్రాబాద్, కరీంనగరం, ఖమ్మం, నిజామాబాదు. వరంగల్ జిల్లాలలో తెలుగు, ఉర్దూ, ఆదిలాబాద్ జిల్లాలో తెలుగు, ఉర్దూ, మరాఠీ వాడుక భాషలుగా ప్రకటింపబడినాయి. అభ్యర్థుల వయస్సు 1961 జూలై 1 వ తేదీనాటికి 18సంవత్సరాలు దాటి 30 సంవత్సరాలు దాటకుండావుండాలి. మాజీ సైనికుల విషయంలో వారు సైన్యంలో పనిచేసిన కాలం, వారి వయస్సును లెక్కించుటలో మినహాయించ బడుతుంది. నిమ్న జాతులు, నిమ్న తెగలు, వెనుకబడిన తరగతులు, ఏజన్సీ ప్రాంతాలలోని ఆదిమజాతుల (ముల్కీలు) అభ్యర్థుల విషయములో గరిష్ఠ వయః పరిమితి 35 సంవత్సరాలవరకు సడలించ బడుతుంది. కానిస్టేబిల్ జీతపు స్కేలు: రూ. 32-1-50. సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్ష లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పై స్కేలులో రూ. 37 ల ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలకు తక్కువ వుండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినప్పుడు 33 అంగుళాలకు తగ్గకుండా వుండి, కనీసం రెండు అంగుళాలు పెంచగలిగి వుండాలి. గూర్ఖాలు, ఘర్‌వాలీలు అయితే 5 అడుగుల 1 అంగుళం ఎత్తు వుంటేచాలు.

గమనిక:- (1) ఇతరత్రా అర్హులైనట్లయితే ఆదిమ జాతుల అభ్యర్థులు 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు వుంటేచాలు.

(2) 1959 వ సం.పు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ (నివాస స్థలం విషయంలో అవసరమైన) నిబంధనావళిలో నిర్దేశించిన ప్రకారం అభ్యర్థులు అర్హతా పత్రాన్ని దాఖలు చేయవలెను.

(3) అభ్యర్థులు తమ దరఖాస్తులను దిగువ సంతకం చేసిన వారికి పంపకూడదు.

(సం.) పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ తరఫున

పోలీసు బటాలియన్‌లలో నియామకానికై

తెలుగులో కానీ లేదా ఉర్దు, హిందీ లేక ఇంగ్లీషు భాషలలో దేనిలోనైనా కాని చదవడం, వ్రాయడంవచ్చి తెలుగులో తగు మాత్రం పరిజ్ఞానంవున్న అభ్యర్థులు ఈ నియామకానికి అర్హులు. అభ్యర్థుల వయస్సు 1961 జూలై 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలుండి 30 సంవత్సరాలు నిండకుండా వుండాలి. మాజీ సైనికులు వారు సైన్యంలో వాస్తవంగా పని చేసిన కాలాన్ని వారి వయస్సును లెక్కించుటలో మినహాయించుకోవచ్చును. నిమ్న జాతులు, నిమ్న తెగలు, వెనుకబడిన తరగతులు, ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదిమజాతుల (ముల్కీలు) అభ్యర్థుల విషయంలో గరిష్ఠ వయః పరిమితి 35 సంవత్సరముల వరకు సడలించబడుతుంది. కానిస్టేబిల్ జీతపు స్కేలు రూ. 32-1-50. సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్ష లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పై స్కేలులో రూ. 37 ల ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది. అభ్యర్థుల ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలకు తక్కువ వుండరాదు. ఛాతీ చుట్టుకొలత పూర్తిగా గాలి పీల్చినప్పుడు 33 అంగుళాలకు తగ్గకుండా వుండి, కనీసం రెండు అంగుళాలు పెంచగలిగి వుండాలి. గూర్ఖాలు, ఘర్‌వాలీలు అయితే 5 అడుగుల 1 అంగుళం ఎత్తు వుంటేచాలు.

గమనిక:- (1) ఇతరత్రా అర్హులైనట్లయితే ఆదిమ జాతుల అభ్యర్థులు 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు వుంటేచాలు.

(2) 1959 వ సం.పు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ (నివాస స్థలం విషయంలో అవసరమైన) నిబంధనావళిలో నిర్దేశించిన ప్రకారం అభ్యర్థులు అర్హతా పత్రాన్ని దాఖలు చేయవలెను.

(3) అభ్యర్థులు తమ దరఖాస్తులను దిగువ సంతకం చేసిన వారికి పంపకూడదు.

(సం.) పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ తరఫున

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శుక్రవారం సెప్టెంబరు 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥ వా, 7-15 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 7 40 గాంధీ కథ (విజయవాడనుండి రిలే), 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8 30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండి రిలే). 1-00 స్త్రీలకు (హిందీ), 1-30 ప్రభావతీ ముష్రిఫ్: 1-50 తె-వా, 2-00 హైద్రాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బి వలె, 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ). 7-00 తె-వా, 7-15 గాంధీకథ (హిందీ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడనుండి రిలే), 9-45 సుగమ్ సంగీత్, 10-00 ప్రభావతీ ముష్రిఫ్: ఖయాల్, 1 -30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (612) కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె. 12-10 ఎమ్. వెంకట్రావు: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఎమ్ వెంకటాద్రిరావు: వీణ, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 టి ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె. 9-00 ఆం-వా, 9-15 వెంకటాద్రి కీర్తనలు: బృందగానం, 9-30 హైదరాబాద్ బి వలె. 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

367 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీకథ, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 వయొలిన్, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీలాటి రేవు, స్త్రీలకు, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరీ, 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతి సమాహ్నాయం: శకుంతలా రామన్, సుగంధా రామన్. 9-30 పూటా రూపాయే నాటిక రచన: సి. రామమోహనరావు. 9-45 వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గ ణ ప తి

శ్రీ చొల్లేటి - నృసింహ శర్మ

కొండము నిండుగా విమల - తోయములన్గొని యట్టె నమ్మ! భూ
మండల మెల్ల నీర్కడలి - మూదిరియై గనుపట్ట గావలెన్
దండిగ నెల్క తేజిపయి - దా డొనరించిన యంత నద్య భూ
ఖండము దద్దరిల్లనలె - గాయని పల్కు గజాస్యు గొల్చెదన్.

అందములేని నన్ను పరి - హాస మొనర్చె రమాసుతుండు; రా
త్రిందివముల్ వధూవరులు - తిట్టరె? దేవుని బిడ్డడంచు నా
ర్కొందురె వాని? నన్నో! తమ - కోరిక తీరిక లెత్తపూజలన్
ముందుగ నల్పరేయనుచు - మోదమునందు గజాస్యుగొల్చెదన్.

అభమునకున్ శుభంబునకు - నడుత లెత్తకమున్న నన్ను కా
ర్యభయము గల్గి విఘ్నములు - రామికి నర్చన సేయువారికే
నభయము నిత్త కార్య విజ - యంబును గూర్పగ 'సిద్ధి-బుద్ధి' నా
కు భయులు నీడలంచు నర - పోక్తులనాడు గజాస్యు గొల్చెదన్.

నను మును బ్రహ్మణస్పతి, వి- నాయక, విఘ్నవిదూర, యంచు పే
ర్కొనె నిగమాదు లావెనుక -కొంద అశార్యుఁడెయార్యుఁడయ్యె నం
చనిరి, సమర్థ సూచక మ - హాపద జాల మొకండు గూర్చి త
ద్గణపతి నంచుఁ బల్కెదను - గాథను దెల్పు గజాస్యుగొల్చెదన్.

విద్దెల ముద్దు గుమ్మ నలి- వేణిని, వాణిని, గొల్చి గొల్చి ము
ప్పొద్దులు 'నామరాణి' యని - పోల్చె నొకంపు నిరంకుశుండు, మీ
పెద్దన నాదు బాల్యము వి - వేకముతో గణియించె గండడం
చద్దిర! సాటిలేదనని - కంచు నుతించు గజాస్యుగొల్చెదన్.

సారంగపురంలో సహకార చక్కెర ఫ్యాక్టరీ

కోటి 40 లక్షలతో త్వరలో స్థాపించబడగలదని ముఖ్యమంత్రి ప్రస్తావన

(మా విలేఖరి)

నిజామాబాద్, సెప్టెం 18

నిజామాబాద్‌లో స్వస్తిక్ ఇండస్ట్రీస్‌లో సంక్షేమ వారోత్సవ సభను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 12 వ తేదీన ప్రారంభోత్సవము జరిపారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రాంచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులకు పలువురు సంస్థల వారు పూలమాలలువేసి సత్కరించారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ నిజామాబాద్ సమీపమునున్న సారంగపురములో సహకార చక్కెర ఫ్యాక్టరీ అతి త్వరలో ఏర్పాటు కాబోతున్నదనీ, దీనికి దాదాపు కోటి 40 లక్షల రూపాయలు ఖర్చు కాగలవనీ చెప్పారు బోధన్ లోనున్న చక్కెర ఫ్యాక్టరీలో చక్కెర ఉత్పత్తి రెండింతలు అయినదని ఆయన పేర్కొన్నారు. నిజామాబాదులో త్వరలోనే 12 వేల కదుళ్ళుగల నూలు మిల్లు ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి తమ ప్రసంగములో చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగించుచూ ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యమును కొనిపంపే బదులు బియ్యాన్నే కొని పంపడం మంచిదని కేంద్ర ప్రభుత్వమును కోరుతున్నామని చెప్పారు. ఇలా జరిగితే కొంత నిరుద్యోగము నిర్మూలించబడునని ఆయన అభిప్రాయపడ్డారు ధాన్యము మిల్లుల సంఘాధ్యక్షులు శ్రీ శాయిరెడ్డి స్వాగత వచనములు చెప్పారు....—

ఎగ్జిబిషన్ సొసైటి మేనేజింగు కమిటి

హైద్రాబాదు, సెప్టెం 18

1961-62 సంవత్సరానికి ఎగ్జిబిషన్ సొసైటీచే ఈదిగువ మేనేజింగ్ కమిటీ ఎన్నుకోబడింది:-

శ్రీయుతులు ఎ. సత్యనారాయణ రాజు పబ్లిక్ వర్క్స్ మంత్రి) అధ్యక్షులు, శంకర్ జి ఉపాధ్యక్షులు, ఎ. రంగారావు గౌరవ కార్యదర్శి, వి. దయాకరశాస్త్రి గౌరవ సంయుక్త కార్యదర్శి, అబ్దుల్ జబార్ ఫారూఖి గౌరవ కోశాధికారి, కె. బ్రహ్మానంద రెడ్డి (మాజీ అధ్యక్షులు) కె విరంగారెడ్డి ఉపముఖ్యమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి మీర్ అక్బర్ అలీఖాన్ ఎల్. ఎన్. గుప్త బి. మోహన్ రెడ్డి భగవాన్ సింగ్, మహ్మద్ మజ్హర్ హుసేన్ (సభ్యులు) ఆర్థిక కమిటీకి నామినేట్ చేయబడినారు మీర్ అహమద్ అలీఖాన్ బి జయసేన పి. నరసయ్య మేనేజింగ్ కమిటీకి ప్రభుత్వ ప్రతినిధులు:- ఐ. రామచంద్రరావు, సి ఎన్. శాస్త్రి ...|

శ్రీ నెహ్రూతో కాంగ్రెస్ అధ్యక్షుని సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ప్రధాని నెహ్రూను నేడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కలిశారు. వీరు పంజాబీ పరిస్థితి ఎన్నికలకు కాంగ్రెస్ చేస్తున్న సన్నాహాలపై చర్చించారని భావింప బడుతున్నది.

'ఉస్మానియా' రూపొందించిన సమగ్ర ప్రణాళిక

హైదరాబాదు, సెప్టెం 18

తృతీయ ప్రణాళికా కాలములో బాగా అభివృద్ధి చెందుటకు వీలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రస్తుత ప్రణాళికా కాలములో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి, నూతన భవనాలను నిర్మించి మార్గాన్ని సుగమం చేసుకొన్నది. వచ్చే ప్రణాళిక కాలములో సర్వతోముఖ విస్తరణకై 188 లక్షలు ఖర్చుతో ఒక ప్రణాళికను తయారు చేసింది. దీ లో పట్టభద్రానంతర విద్యకు రూ.104 40లక్షలు కేటాయించారు

సైన్సు, వైద్యము ఆర్టు వాటికి సంబంధించిన పరిశోధన తరగతులు కూడ దీని క్రిందకు వస్తాయి. పట్టభద్ర పూర్వ విద్యా సౌకర్యాలను పెంపు చేయడానికి 67.84 లక్షలు నిర్వహణ వ్యయానికి రూ 25 లక్షలు కేటాయించబడినది.

శాస్త్ర విద్య, హ్యూమనిటిస్‌కు సంబంధించిన అంశాల ప్రతిపాదనలపై గత సెప్టెంబర్ నెలలో విశ్వవిద్యాలయ గ్రాంట్లసంఘ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపారు. అయితే వీరువృత్తి విద్య ప్రణాళికలను గురించి చర్చలు జరుపలేదు దీనికి సంబంధించిన అంశాలను అఖిల భారత సాంకేతిక విద్యా కౌన్సిల్ తదితర సాంకేతిక సంస్థలు చూస్తున్నాయి. వృత్తివిద్య విభాగాలకు చెందిన తుది ప్రతిపాదనలు అందలేదు కనుక పాత వాటిని అమలు పరచటంవల్ల వచ్చే ప్రణాళిక మొత్తం అంచనా ఒకకోటి 67 లక్షలకు తగ్గింది. ఈ మొత్తంలో కొంత ఆర్టు సైన్సు విద్యా ప్రణాళికపథకాలనుకూడ సవరించవలసివచ్చింది. ఇప్పుడు పరిమితముగా ఉన్న కామర్సు భూగోళ ఖగోళ అర్థగణాంక జంతుశాస్త్రాలు మొదలగు విభాగాలను విస్తృతంచేయడము, పబ్లిక్ పరిపాలన, మానసిక, భాషాశాస్త్రాలు, సివిల్ ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్లు, భూభౌతిక శాస్త్రం, అప్లైడ్ భూగర్భశాస్త్రం, అణుభౌతికశాస్త్రం, బయోకెమిస్ట్రీ, మొక్కలభౌతికశాస్త్రం, పశువైద్యం, రేడియో ఖగోళ శాస్త్రము మొదలగు వాటిలో పరిశోధనావకాశాలు పట్టభద్రానంతర విద్యా సౌకర్యాలు కల్పించబడతాయి. విశ్వవిద్యాలయావరణలో విద్యార్థులకు వసతిగృహాలు నిర్మించి వసతిగృహ విద్యార్థుల జీవితాలను ఆనందమయం చేసేప్రతిపాదన కూడ వచ్చే ప్రణాళిక పథకాలలోచేరి వున్నది. కెమికల్ టెక్నాలజీ, సాంకేతిక తదితర విభాగాల విద్యార్థులకు కూడ వసతి గృహ సౌకర్యాలు కల్పించటమేకాక హాలీవర్కుషాపు స్టేడియం కూడ నెలకొల్పబడతాయి.

రెండవ ప్రణాళిక కాలములో ప్రారంభించబడ్డ విద్యార్థుల కేంద్రం 1961 డిసెంబరులోగా పూర్తి అవుతుంది. ఇది పూర్తి అయితే వసతి గృహంలో బసచేయని విద్యార్థులు తీరిక వేళలందు విశ్రాంతి తీసుకోడానికి, టెంట తెచ్చుకొన్న ఆహారాన్ని (టిఫిన్, భోజనము వగైరాలు) భుజించడానికి, గ్రంథపఠన చేయడానికి ఆటలాడుకోవడానికి యీ కేంద్రము వుపయోగపడుతుంది. ప్రణాళికలో పేర్కొన్న పథకాలలో 1961-63 సంవత్సరంలో 15 శాతము పూర్తిఅవుతాయి (ఎ.ఎన్.ఎస్)

పాలేరు వ్యవహారాలు

మెర్చంట్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, సెప్టెం 18

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	60-50 61-00
గుంటూరు ,,	58 00 60-00
నెం 19 నెంబర్లు	57-00 60-00
దొడ్డు బియ్యం	55-00 57-00
గర్కలు	51-00 52-00
నానకరాంలు	64-00 65-00
బంగారుతీగెలు	69-00 70-00
గొట్టిబియ్యం	52 00 59-00
24 నెంబర్లు	67-00 68-00
ఎస్.కె.కె. బియ్యం	65-00 67-00
కొత్తసాంబర్లు	67-00 69-00
పాతసాంబర్లు	76-00 78-04
కుసుమ బియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	25-00 28-00
చట్టిజొన్నలు	27-25 34-00
తెల్లజొన్నలు	34 50 37-25
వసుపు	112-00 120-00
కందులు పెద్దవి	41-00 42-00
కందులు చిన్నవి	86 00 87-00
మినుములు	47-00 49-00
సెనగలు	42 00 44-00
పెసలు	88 00 88 00
వులవలు	33-00 34-00
బెల్లం	29-00 31-00
మిరపకాయలు	104-00 120-00
చింతపండు	70-00 100-00
వుల్లిగడ్డ	35-00 41-50
యెల్లిగడ్డ	70-0 80-00
తెల్ల నువ్వులు	90-00 108-00
ఆముదాలు	66-00 67-00
దనియాలు	52 00 54-00
కుసుమలు	44 00 46 50
యిలాతిపల్కు పెద్దది	112-00 117-00
యిలాతికాయసం॥15	79-00 82 50
బన్సి గోధుమలు	54 00 55-00
శర్బతి గోధుమలు	54-00 59-00
పత్తిగింజలు	32-00 35-00
కందిపప్పు పెద్దది	58-00 58-00
కందిపప్పు చిన్నది	50-00 52-00
సెనగపప్పు	47-00 54-00
మినుపపప్పు	71-00 73 00
పెసరపప్పు	51-00 53-00
పల్కునూనె 10 కిలో	20 25 21-00
కల్నిపిండి	22-50 23-00
అనుములు	

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి బంగారుధరలు

సనుదాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, సెప్టెంబర్ 12

బంగారము	144-12
ఆశోక్ చీపులు	145-00
సవరన్	95-00
వెండి 100 తు.	288-00
చిల్లర	2-40

పోలియో వ్యాధి నివారించుటకై రెండవసారి వేసే (టీకాలు)

వాక్సినేషన్ కార్యక్రమం యీ నెల 14వతేదీనుంచి నిలోఫర్ ఆస్పత్రిలో నిర్వహించ బడుతుంది ఈ టీకాలు వేయటం ప్రతి గురు శుక్రవారాలలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. పోలియోవ్యాధికి గురిఅయిన బడ్డల తలిదండ్రులు కార్డులతో వారిపిల్లలను ఆసుపత్రికి తీసుకు పోవాలి.

ఢిల్లీలో జోర్డాన్ దౌత్యకార్యాలయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

న్యూఢిల్లీలో జోర్డాన్ ప్రభుత్వం ఒక రాయబార కార్యాలయాన్ని ప్రారంభించనున్నది. ఇండియాలో మొదటి జోర్డాన్ రాయబారిగా హామీను నియమించింది. ఇంతకు మునుపుహామీ ఫ్రాన్స్, లండన్‌లలో కూడా రాయబారిగా పనిచేశాడు

12వ సంయుక్త వారం!

పౌరుష శౌర్యములతో సరిక్త సాహిత్యములతో, అమర కవుల మనస్సు హరించిన మానవ జీవిత గాథ.

సంగీతం: పెండ్యాల.

సాగర్-హైద్రాబాద్.
2.00, 6-00, 9-30 గం॥

అలంకార్-సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-15, 9-30 గం॥

రామా వరంగల్. మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

నేడే 3-00 గం॥ విడుదల

భార్యా భర్తలు

తా: నాగేశ్వరరావు, గిరిజ, కృష్ణకుమారి, రేలంగి.

నూర్ మహల్
అంబర్ పేట.

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

నేటి రాత్రి — నేటి రాత్రి

చెడుబోధలు విని, పండంటి సంసారాన్ని పాడుచేసుకునే స్త్రీల మనస్తత్వాన్ని చక్కగా చూపించిన చిత్రం.....!

శ్రీ సారథి స్టూడియోస్ వారి;

కలసివుంటే కలదుసుఖం



దర్శకత్వం:- తాపీ చాణక్య.

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, సూర్యకాంతం.

కమల్ హైద్రాబాద్. **ప్యారడైజ్** సికింద్రాబాద్. **శ్రీనివాస్** వరంగల్.

ఆటలు: 2-00, 6-00 9-30.

ప్రేక్షకులకు ఒక గమనిక:- వినాయక చవితి సందర్భంగా కమల్, ప్యారడైజ్‌లలో మధ్యాహ్నం 2-00 గం॥ లకు ప్రత్యేక ఆట కలదు.

—నవయుగ విడుదల.

4 వ సంయుక్త వారం!

విఠల్ ప్రొడక్షన్స్

వరలక్ష్మీ వ్రతం (తెలుగు)

తా॥ కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల.

దీపక్ మహల్ హైద్రాబాద్. **చిత్రా** సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30.

మార్కండేయ- వరంగల్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

దీప్ ఖోస్లా వారి:

బట్వారా

11 మంది రజతోత్సవ నటీనటులు

దర్శకత్వం: కరుణేశ్ ఠాకూర్. సంగీతం: ఎస్. మదన్. లిరిక్స్: మజూర్.

లిబర్టీ హైద్రాబాద్. **ప్రకాష్** మంగళ్ హాట్, హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

గొప్ప పనితనము... సరిక్రొత్త స్టైలు... నేషనల్ ఎక్కో మోడలు ఎ-744



నేషనల్-ఎక్కో వారి ఘనమైన మోడలు ఎ-744 రేడియోను మీరు మెచ్చుకొంటారు. దాని మేటియైన డిజైను, పనితనము మరియు ఫినిష్‌ల వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు ఇంపుగా ఉంటుంది. దాని మీద ప్రోగ్రాములు ఎంతో శ్రావ్యముగా కూడా ఉంటాయి.

మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారినైనా దానిని ఉచితముగా పెట్టమని వినండి. అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి.

మోడలు ఎ-744: సొగసైన క్యాబినెట్‌గల ఎసి రేడియో. 4 బ్యాండులు. 9 విధములుగా పనిచేసే 8 'సూపర్' వాల్వులు. విదూనో-కీ బ్యాండ్ సెలెక్షన్; టేప్ రికార్డరుకు ప్రత్యేకమైన ఏర్పాటు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 481-40 ఎక్సైజ్ డ్యూటీలో సహా; పన్నులు అదనము

నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అని 'మాన్‌సూనైట్' చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - పాట్నా - మద్రాసు - బెంగుళూరు
ఢిల్లీ - సికింద్రాబాదు

JWT-GRA. 231/II

అధికారం పొందిన డీలర్స్:

(1) **కాళిదాస్ రేడియోస్** సుల్తాన్‌బజార్, హైద్రాబాద్, ఫోన్: 4594

(2) **కాళిదాస్ బి. పురోహిత్** 6642, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్: 7292

(3) **హైదరాబాద్ రేడియో హౌస్,** ఆబిడ్ రోడ్, ఫోన్: 4178

1938 సం॥ నుండి "ఎక్కో" రేడియోలకు నియమింపబడిన డీలర్స్:

ఆర్థిక లేఖ:

బ్రిటన్, ఇ. సి. ఎం, ఇండియా

కొత్తఢిల్లీ, సెప్టెం 13

అనేక ఆర్థిక శాస్త్రజ్ఞుల దృష్టిగత వారం ఫండ్ బ్యాంక్ సమావేశంపైన కేంద్రీకరింపబడి ఉంటే ఢిల్లీలోని శాసనసభలో సభ్యులు రెండుసభల్లోను ఐరోపా ఉమ్మడి వ్యాపార సంస్థలో సభ్యత్వంకోసం బ్రిటన్ రాయబారం జరపాలని చేసిన నిర్ణయం యొక్క ప్రభావాన్ని గూర్చి చర్చలు జరిపారు. ఈచర్చల స్థాయి అంత ఉన్నత స్థాయి కాదు. సామ్యవాదులు సోషలిస్టు దేశాలతోను, తటస్థ దేశాలతోనూ విరివిగా వ్యాపార సంబంధాలను మన దేశం కలిగియుండాలనే పాడిన పాటే పాడారు.

కొద్ది మంది సభ్యులు మాత్రమే వాస్తవికదృష్టిని ప్రదర్శించారు. లోక్ సభలో శ్రీఅశోక్ మెహతా, రాజ్యసభలో శ్రీసంతానం ఉమ్మడి వ్యాపార సంస్థలో బ్రిటన్ చేరినందువల్ల భారత దేశానికి తీవ్రమైన నష్టాలు కలిగినా అవి తాత్కాలికమైనవని నిరూపించేందుకు వారి సాయశక్తులా ప్రయత్నించారు. ఐరోపా ఉమ్మడి వ్యాపార సంస్థలో సభ్యులైన రాజ్యాల సంపద చివరికి భారతదేశానికి లాభదాయకమ్మని వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

బ్రిటన్ ఐరోపా ఉమ్మడి వ్యాపార సంస్థలోని కామన్వెల్త్ రాజ్యాల లాభాల దృష్టిని సురక్షితం చేసేందుకు ప్రస్తుతం చేస్తున్న ప్రయత్నాలు సరిగా ఫలింపకపోతే, అందుమూలంగా వచ్చే క్లిష్టపరిస్థితిని భారతదేశం ధైర్యముతో ఎదుర్కొంటుందని శ్రీ మొరార్జీదేశాయ్ (ఆర్థికమంత్రి) చెప్పిన మాటలు మరింత వాస్తవికతను ప్రదర్శించాయి. అత్యవసర పరిస్థితుల్లోనే బ్రిటన్ ఉమ్మడి వ్యాపార సంస్థలో సభ్యురాలుగా చేరుతున్నదని. బ్రిటన్ కామన్వెల్త్ రాజ్యాల లాభాలను దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని, ఈ విషయంలో యిదెంతవరకు సరిగా పని చేస్తుందని అనుమానింపడంవల్ల యేమి ప్రయోజనం లేదనీ అన్నారు శ్రీ దేశాయ్.

ఈ తర్జనభర్జన అటుంచి, ముఖ్యముగా పరిశీలింపవలసిన విషయం- బ్రిటన్ సభ్యత్వంవల్ల భారత దేశానికేమైనా నష్టం సంభవిస్తుందా అన్నది. నిస్సందేహంగా భారత దేశం తనకింత వరకూ ఉండిన ప్రత్యేకమైన ఆదరణను కోల్పోతుంది. కాని దూరదృష్టితో చూస్తే, ఆ రాజ్యాల్లో ఉన్నత స్థాయిలో అభివృద్ధియౌతున్న ఆర్థిక పురోభివృద్ధివల్ల భారత దేశం లాభం పొందదా అన్నదే ప్రశ్న.

భారత ప్రజాభిప్రాయ సంస్థ దీని కొక సమాధానమిచ్చింది. ఈసంస్థ అభిప్రాయం ప్రకారం లాభాలూ నష్టాలు పోను చివరికి బ్రిటన్ సభ్యత్వంవల్ల భారతదేశానికి లాభమే కలుగుతుందని తేలింది.

దీనికి కారణం ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక విధానం కలిగిన బ్రిటన్ సభ్యత్వం.

విమర్శకుల పరిశీలనకం ని ముఖ్య విషయం రోమ్ సంధి ప్రకారం క్రొత్తగా చేర్చిన పన్నులు కట్టివేస్తే ఐరోపా ఉమ్మడి వ్యాపార సంస్థ యొక్క విశాల ప్రదేశంలో భారతీయ వస్తువులు అక్కడ పన్నులేకుండానే చెలామణి కాగలవన్నది.

ఫండు బ్యాంకు సమావేశం

రెండుమూడు రోజుల్లో జరుగనున్న ఫండుబ్యాంక్ సమావేశంవైపు దేశంలోని ఆర్థికశాస్త్రజ్ఞులు వినిమయ స్థావాధికారులు, ఆర్థిక శాఖ మంత్రి వర్గంలోని అధికారులు- వీరిదృష్టి మరలింది.

ఐ.ఎం.ఎఫ్. యొక్క ఆర్థిక శక్తిని అభివృద్ధిచేసే యేయితర సమావేశం లాగే యీసమావేశం కూడా విదేశాలకు చెల్లించాల్సిన మొత్తాలకు గురించి బాధపడే భారత దేశం, యిలాంటి యితర వెనుకబడ్డ దేశాలకు చాలా ప్రాముఖ్యత గలది. కొద్దికాలంవరకూ ఉండేవి, కొద్ది భారాన్ని కలిగించేవి ఐనప్పటికి యిలాంటి క్లిష్ట పరిస్థితులు మూడవ పంచవర్ష ప్రణాళిక కాలములో అనేకం రాగలవు.

అతిబలీయమైన ఐ.ఎం.ఎఫ్. నిస్సందేహంగా భారత దేశానికి అత్యంతోపకారి కాగలదు. ప్రస్తుతం అతీక్లిష్టంగా తయారైన విదేశాలకు యివ్వాల్సిన మొత్తాలు (ఇవి తాత్కాలిక సమస్యలైనప్పటికీ) తీర్చేందుకు ఐ.ఎం.ఎఫ్. 1250,000,000 లు(రు.1 200,000, 00 లు) అప్పు యిచ్చేందు కంగీకరించింది. ట్రిఫిన్, బెర్గ్నస్టీన్, స్టాంప్ యీవిషయంలో కొన్ని ధనవిషయక సలహాలు నిచ్చారు. ప్రస్తుతం అమలులో ఉన్న చెల్లింపు విధానం లోప భూయిష్టమైందనీ, దానివల్ల అనేకమంది కష్టనష్టాలకు గురియౌతున్నారని వారన్నారు. దీనివల్ల సురక్షితంగా అంతర్జాతీయ స్థాయిలో డబ్బురూపంగా ఉన్న నిలవల నభివృద్ధిచేసేందుకు వీలు కాకపోతున్నదని అన్నారు.

ట్రిఫిన్ చెప్పిన సలహాల్లో సారాంశము యిది: ఐ.ఎం.ఎఫ్. ఆర్థిక సామర్థ్యం పెంపొందించాలి. చెల్లించే పద్ధతివల్ల కొన్ని రాజ్యాలు తమ సిరి కుళాధికారాలను కొంత వరకూ కోల్పోవడం జరుగుతుంది. వివిధ దేశాలు వారివారి ఆర్థిక విధానాలను అమలుజరపడంలో యీనిరంకుశాధికారం కోల్పోతవి. దీనికోసం అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రతినిధి సంస్థ ఏర్పాటు చెయ్యడం, వివిధ దేశాల నిలువలను వీరి యాజమాన్యం క్రిందికి ఇవ్వడంకూడా ట్రిఫిన్ సూచించారు. బెర్గెస్టీన్ చెప్పిన విధంవేరు. ఈయన చెప్పినట్లు ఒక దేశం యితర దేశాల వద్దనుండి ధనాన్ని అప్పుతీసికోవచ్చు. ఒడంబడికలోని ఏడవ సూత్రం వీనికి అనుమతి నిస్తుంది.

వర్ జామువా స్టాంప్ చెప్పినట్లు ఐ.ఎం.ఎఫ్. వచ్చే సంవత్సరం విదేశ నాణెముల యోగ్యతా పత్రముల నివ్వాలి. దీనికి ఆధారంగా 8 మిలియన్లు బంగారం రూపంగా తిరిగిచెల్లింపగలమనే హామీ ఉండాలని కూడావీరు సూచించారు. మిగిలిన అప్పును చెల్లించేందుకు కష్టపడేదేశాలకు అప్పుపుచ్చుకునే హక్కు నివ్వాలని వీరుఅన్నారు.

ఐ. ఎం. ఎఫ్. కార్యాలయంవారు పచ్చిన మరొక నిర్ణయం ప్రకారం ఐ.ఎం.ఎఫ్. బంగారు నిలువలు ప్రస్తుతం చాలా తక్కువగా ఉన్నవి కాబట్టి, ఐ. ఎం. ఎఫ్. నమ్మదగిన ఆధారాలు కలిగిన అప్పులిచ్చేందుకు 9 రాజ్యాలతో ఒడంబడికలు జరుపుతూ వాలి. ఈ రాజ్యాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు-ఇటలీ, కెనడా, నెదర్లాండ్సు, బెల్జియం, జపాను ఈఅప్పులకు ఒకహద్దు నిర్ణయించి, అప్పుబడిగే దేశాలు ఈ హద్దును లోబడియుండేట్లు చెయ్యాలి.

ఈకార్యాలయంవారు చేసిన ప్రతిపాదన బెర్గ్నస్టీన్ చేసినప్రతిపాదనకుచాల సామీప్యంగా ఉన్నందున, యీప్రతిపాదన అమెరికా దేశమును అంగీకారాన్ని సులభంగా పొందే అవకాశాలున్నందున అమలులోకి రాగల అవకాశాలు జాస్తిగా ఉన్నాయి స్టాంప్ చేసిన సలహావల్ల ధరలు పెరిగే అవకాశాలున్నందున బవలుళా అంగీకరింపబడదు. ఉమ్మడి వ్యాపార సంస్థలోని రాజ్యాలు కేవలం లండన్, వాషింగ్టన్‌లో అధికారం చెలాయింపబడే ఐ.ఎం.ఎఫ్. కి మరింత ధనాన్ని సమకూర్చాలియనే బెర్గ్నస్టీన్ సలహా కూడా అమలులోకివచ్చే అవకాశాలు తక్కువ. ట్రిఫిన్ ప్రణాళికలో అభినందించాల్సిన విషయాలు చాలా ఉన్నప్పటికి తక్షణమే యిది అమలులోకి వచ్చే అవకాశాలు లేవు.

ఏదెలా ఉన్నా ఐ.ఎం.ఎఫ్. సంస్కరణ ఎన్నాళ్ళుగానో కాకుండా నిలబడిపోయిందన్న మాట వాస్తవం.

ప్రేక్షకుల కోరికపై

నేటినుండి ఆదివారము వరకు

ప్రతిరోజు ఉ॥ 11-00 గం.

ప్రత్యేక ఆట

విజయా ప్రొడక్షన్స్

పాతాళ భైరవి (తెలుగు)

ప్రభాత్-హైద్రాబాద్.

త్వరలో వస్తున్నది

ప్రేమాభిమానముల చిత్రించిన గాథ:

నవకేతన్స్:

హమ్ దోనో

దేవానంద్, నంద, * దేవానంద్, సాధన.

లిబర్టీ బషీర్‌బాగ్. ప్రకాష్ మంగల్‌హాట్. అజంతా సికింద్రాబాదు.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులచే థియేటర్లు కిక్కిరిసి పోవుచున్నవి.....

స్త్రీ యొక్క మహత్తర సాహసోపేత కృత్యముల చిత్రించిన వినోద కథా వస్తువు.

విశ్వశాంతి పిక్చర్స్

విప్లవ స్త్రీ (తెలుగు)

దర్శకత్వం: తిరుముగం సంగీతం: పామర్తి

సంభాషణలు: సముద్రాల (జూనియర్) లిరిక్స్: సముద్రాల (సీనియర్)

తా: ఆనందన్, ఎమ్. ఆర్. రాధ, పుష్పలత

రీగల్ ఖైర్తాబాద్ రాహత్ ముషీరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములలో 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

స్థానికవార్తలు

మహాపల్లా ఖదీం తోపుఖానాలోని శ్రీ చంద్రప్ప గృహం ఎదుట నేటి రాత్రి పన్నెండు గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ భాగవతార్ గారిచే "శ్రీ విఘ్నేశ్వర వివాహము" హరికథ రూపమున చెప్పబడును.

శ్రీ గోపాలకృష్ణ భజనమండిరం (ఆకుల బజారు, సికింద్రాబాద్) 30 వ వార్షికోత్సవములతో పాటు వినాయక చతుర్థి గురువారం 14 వ తేదీ సాయంత్రం పూజ జరుపబడి 15 నుండి 22 వరకు ప్రతి రోజు రాత్రి భజనలు, హరికథలు, గానసభలు జరుపబడును. 23 వ తేదీన మంగళవాద్యములతోను, విద్యుద్దీపములతో మహా వైభవముగా ఊరేగింపులు ఉండును.

శ్రీ శివభక్త సమాజము (శాంతినగర్, అంబర్ పేట - హైద్రాబాద్) అధ్యర్యాన శ్రీపి.బాలరాజు (మునిసిపల్ కౌన్సిలర్) అధ్యక్షతన, 14 నుండి 18 వరకు శ్రీగణేశమహోత్సవములు జరుపుటకు నిశ్చయింపబడినది.

మహారాష్ట్ర మండలి ఆధ్వర్యాన రాంకోట్‌లోని తిలక్ స్మారక భవనంలో యీనెల 14 వ తేదీ నుంచి 18 వ తేదీవరకు గణపతి ఉత్సవాలు జరుగుతాయి. ఈఉత్సవాలసందర్భంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతపోటీలు, నిర్వహించబడతాయి.

ఆగస్టు మాసంలో 80439 మంది పాఠకులు హైద్రాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి వచ్చారు వారికి 19593 పుస్తకాలు ఇచ్చారు. బాలల విభాగంలో యీ నెలలో మొత్తం 2649 మంది పాఠకులు వచ్చారు. వారికి 2685 పుస్తకాలు జారీచేశారు. గ్రంథాలయసభ్యులుగా 1875 మంది చేరారు. 1875 పుస్తకాలు వారికి ఇచ్చారు.

హిందూ సమాజము,(మలక్ పేట) యాజమాన్యమున గణపతి ఉత్సవములు 14 వ తేది గురువారంనుండి 18 సోమవారం వరకు మలక్ పేట రైలుకట్ట ప్రక్కన గణపతి దేవాలయములో జరుపబడును.

సైఫాబాదు సైన్సు కాలేజి విద్యార్థిసంఘ నూతనకార్యవర్గం

సైఫాబాద్ సైన్స్‌కాలేజి విద్యార్థిసంఘ నూతన కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో శ్రీ సి.ఎల్. నరసింహ సంఘ అధ్యక్షులుగా యెన్నికైనారు. ఉపాధ్యక్ష ప్రధాన సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు రఫత్ మొహియుద్దీన్, పి. మోహన్ రెడ్డి, రాంరెడ్డి యెన్నికైనారు.

యంగ్‌యూత్స్ అసోసియేషన్ యాజమాన్యాన చిక్కడపల్లిలో సప్తమ వార్షిక గణపతి జయంత్యుత్సవాలు యీనెల 13,14,15 తేదీన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కోవెల వీధిలో జరుగుతాయి ఉత్సవాలు యీరోజు ఉదయం 11 గంటలకు గణేశ్ పూజతో ప్రారంభమౌతాయి సాయంత్రం భజన డాబా వెంకోజీ నాటకప్రదర్శనం, మహాభారతయుద్ధం బుర్రకథ ఉషా, ప్రేమిలల నృత్యము యేర్పాటు చేయబడినవి. మర్నాడు సాయంత్రం "ఎగ్గిరాజు" నాటకము, శ్రీ ఏకా సుబ్బారావు యేకపాత్రాభినయము జరుగుతాయి.

ఆఖరిరోజు రాత్రి "మానవుడు" నాటక ప్రదర్శనము, ఉమ, సుధల భరత నాట్యము జరుగుతాయి.

భారతబాలభక్త సమాజము (బోల్లేపాఖడికి) అధ్వర్యాన 14సెప్టెంబరు నుండి 21వరకు శ్రీగణేశ ఉత్సవం జరుపబడుతుంది. 14 రాత్రి గాంధి మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులచేనాటక నృత్యప్రదర్శనలుజరుగును.

.....

సదాశివ్ పేటబ్లాక్ శాఖ (స్టేట్) టీచర్సు యూనియన్ కార్యవర్గం

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

ఈనెల 10 వ తేదీన జరిగిన సదాశివ్ పేట బ్లాక్‌కుచెందిన స్టేట్ టీచర్సు యూనియన్ శాఖ సర్వసభ్య సమావేశంలో శ్రీకె.పిరారెడ్డిగసంఅధ్యక్షులుగా యెన్నికైనారు. ఈక్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు ఉపాధ్యక్షులు శ్రీ ఆర్ పాపిరెడ్డి శ్రీమతి అబీదాసుల్తానా, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు సదానందరావు జి. మాణిక్యరెడ్డి, యం. మాణిక్యరెడ్డి, కోశాధికారి శ్రీ అడ్వప్ప.

రాకపోకలు

ధర్మాదాయాలు, సహకార శాఖల మంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి సెప్టెంబరు 15 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి భద్రాచలం వెళ్తారు. సెప్టెంబరు 18 వ తేదీ సాయంత్రము హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

నగర వార్తలు

రాష్ట్ర చేరకు ఉత్పత్తిదారుల కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

ఆంధ్రప్రదేశ్ చేరకు ఉత్పత్తిదారుల కాంగ్రెసు కార్యవర్గ సమావేశము శ్రీరొట్టం లక్ష్మీనరసింహందొర అధ్యక్షతన జరిగెను. సమావేశమునకు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీరంగారెడ్డి, శ్రీలుకలాపు లక్ష్మణదాసు, శ్రీసి.వి. సూర్యనారాయణరాజు, శ్రీకోటగిరి సీతారామస్వామి, శ్రీపి.ఎస్.అప్పారావు, శ్రీ పి. శివరామకృష్ణారావులు ప్రత్యేక ఆహ్వానముపై శ్రీఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య హాజరైరి.

కేంద్ర ప్రభుత్వమువారు ఏర్పరచిన ఫార్ములా ప్రకారము చేరకు రైతులకు రావలసిన అదనపు ధరను వెంటనే యిచ్చునట్లు చేయవలసినదిగాను, 1961-61 సీజనుకు ఫ్యాక్టరీలవారు బట్వాడా చేయక నిలిపియుంచిన చేరుకు పైకము ను వెంటనే బట్వాడా చేయునట్లు తగిరచర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచు యిందునుగురించి ప్రభుత్వముతో రాయబారము నడుపుటకు శ్రీరొట్టం లక్ష్మీనరసింహందొర, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, శ్రీరంగారెడ్డి గల రాయబార కమిటిని ఏర్పాటు చేయటమైనది.

శ్రీమర్రి చెన్నారెడ్డి, శ్రీఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య కార్యవర్గ సభ్యులుగా కోఆప్టుచేసుకోబడ్డారు.

"ఉదయభాను" మాసపత్రిక

హైద్రాబాదు, సెప్టెం 13

కథా రచయిత శ్రీవల్లపు రెడ్డి సంపాదకత్వాన అక్టోబరు నెల నుండి "ఉదయభాను"అను తెలుగు సాహిత్య మాస పత్రిక వెలువడుతుంది.

ఇండోనీషియాలో ఆకలిచావులు

జకార్తా, సెప్టెంబర్ 12

ఇండోనీషియాలో కాటకపరిస్థితులవల్ల కనీసం ఐదుగురు ఆకలిచావులకు గురి అయ్యారని తెలుస్తున్నది.

పిల్లలకు ప్రత్యేకముగా టెలిఫోన్ సౌకర్యం

న్యూయార్క్, సెప్టెం 13

అమెరికాలోని వేలమంది తండ్రులు, పదిపందొమ్మిదేండ్ల మధ్యనున్న వారి పిల్లలు విరివిగా టెలిఫోన్ వాడడము వల్ల విసుగెత్తిఉండి, యిప్పుడు పిల్లలకు ప్రత్యేకముగా టెలిఫోన్ సౌకర్యము యేర్పరచగా దీనివల్ల లాభము పొందారు. పిల్లలకు ప్రత్యేకమైన మార్గము, ధర ఉన్నవి. టెలిఫోన్ దర్శనీ గ్రంథాల్లో మామూలు పేరు, విలాసం, నంబరూ ఉంటవి. కాని పిల్లలకు ప్రత్యేక సంఖ్య వ్రాయబడి ఉంటుంది. పిలుపులకయ్యే ఖర్చుకాక పెద్దవారికయ్యే ధరలో పిల్లవాళ్ళకు సగము అవుతుంది.

సైనికుల పిల్లల చదువులకు స్కాలర్ షిప్పులు

ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రు. 15 వేలు కేటాయింపు

హైద్రాబాద్, సెప్టెం 13

సికింద్రాబాదు కంటోన్మెంటు ప్రాంతానికి చెందిన సైనిక సిబ్బందికి చెందిన పిల్లల చదువులకు స్కాలర్ షిప్పులు యివ్వడానికై రాష్ట్రవిద్యాశాఖ యీ ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనలలో రూ.15 వేలు ప్రత్యేకించింది.

ఈ స్కాలర్ షిప్పులను కోరు విద్యార్థుల నుంచి దరఖాస్తులను తీసుకోవలసిందనిసికింద్రాబాదులోనివిద్యా సంస్థల అధికారులకు సలహాలివ్వబడ్డాయని తెలుస్తున్నది.

ఖాట్మండులో సినిమాహాలు దగ్ధం

ఖాట్మండు, సెప్టెంబర్ 13

ఖాట్మండులోని ప్రముఖ సినిమా హాలు "జనసేవ" గత రాత్రి అగ్నిప్రమాదానికి గురై బూడిద అయింది

గత రెండుదినాలుగా యీసినిమా హాలు వద్ద పోలీసులు కాపలా ఉంటున్నారు. ఆ సినిమా హాలు సిబ్బందిలోని ఒకని భార్యతో ప్రేక్షకుడొకడు చెడుగా ప్రవర్తించాడన్న సంఘటనపై తీవ్ర పరిస్థితి ఏర్పడిఉంది.

గత రాత్రి అగ్నిప్రమాద కారణమేమిటో తెలియరాలేదు. ఈ సినిమా హాలు చుట్టూ పోలీసు కాపలా ఉంటున్నప్పటికి వేలాది ప్రజలు యీ హాలు వద్ద గుమిగూడుతూ నే వచ్చారు. వారిని వెడలగొట్టడానికి పోలీసులు బాష్పవాయుప్రయోగముకూడా జరిపారు. గత రెండు దినాలుగా కొన్ని అరెస్టులు కూడా జరిగాయి.



గవర్నర్ శ్రీ సచార్ ఈ మధ్య వరంగల్ జిల్లా పర్యటనకు వెళ్ళినప్పుడు ఖాజీ పేటలో ఫాతిమా బాలికల హైస్కూలు మరియు కళాశాల విద్యార్థులసమావేశములో ప్రసంగిస్తుండటాన్ని ఈ చిత్రంలో చూడ వచ్చును.

సల్లగొండ జిల్లాలో పాదయాత్ర

గాంధీ జయంత్యుత్సవాలలో ప్రారంభ మవుతుందని పరిషత్ అధ్యక్షుని ప్రకటన

నల్లగొండ, సెప్టెంబరు 13

1961-62 సంవత్సరంలో గ్రామీణ రోడ్లఅభివృద్ధి పథకంక్రింద రూ. 1 16 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు మంజూరు చేసిందని పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్ రెడ్డి యీనెల 11 న జరిగిన నల్లగొండజిల్లా పరిషత్తు ఆర్థికస్థాయీ సంఘసమావేశంలో వెల్లడించారు. సమావేశానికి శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహిస్తూ గ్రామాల్లో ఖారీఎత్తునరోడ్లను నిర్మించుటకై యీ మొత్తం వినియోగించ బడుతుందన్నారు. పరిషత్ ఆర్థికస్థాయీసంఘం మోత్కూరు పాడో బ్లాకుకు చెందిన తుక్కాపూర్ పెద్దపడిపల గ్రామాల మధ్య రోడ్డు నిర్మించుటకై రూ. 6 వేలు మంజూరుచేసింది. ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 12 వేలు ఖర్చుఅవుతుందని అంచనా వేయబడింది. ఆర్థిక సంఘం మంజూరుచేసిన మొత్తం పోను మిగతాదానిని గ్రామస్తులు భరిస్తారు. కోదాడనాన్ బ్లాక్ ప్రాంతములోని, రంగాపూర్ గ్రామంలో రోడ్డునువేయుటకు ఆర్థిక సంఘం రూ. 10 వేలు మంజూరుచేసింది.

పాదయాత్ర

వచ్చేనెల 2 న గాంధీజయంతినాటి నుంచి ప్రజలతో సంబంధాలను పెంచుకొనే కార్యక్రమం ప్రారంభమవుతుందని పరిషత్ అధ్యక్షులు ప్రకటించారు. గాంధీజయంత్యుత్సవ వారంలో జిల్లా పరిషత్ సభ్యులు జిల్లాలోని అధికారులు రోజుకనీసము రెండు గ్రామాలలో పాదయాత్ర ద్వారా పర్యటన చేసి ప్రజలను కలుసుకొని వారి సమస్యలను, అవసరాలను అవగతం చేసుకోడానికి ప్రయత్నిస్తారని ఆయన వివరించారు.

ఈసందర్భంలో జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ నార్కెట్ పల్లిపాడో బ్లాక్ ప్రాంతంలోను, పరిషత్ అధ్యక్షులు కోదాడనాన్ బ్లాక్ ప్రాంతంలో నిర్వహించబడే పాదయాత్రలందు పాల్గొంటారని శ్రీ రెడ్డి తెలియజేశారు, జిల్లాలోని ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొనుటకై ఈ యాత్రలలో పాలు పంచుకోవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రిని కొందరు మంత్రులను తాము కోరినట్లు ఆయన వివరించారు. (ఎ.ఎస్ ఎస్)

రాజ్యసభ 36 వ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

రాజ్యసభ 36 వ సమావేశం నవంబరు 27 న ప్రారంభమౌతుందని అధికారికంగా వెల్లడించబడింది. లోకసభ సమావేశం నవంబరు 20 న మొదలవుతుంది.

ఢిల్లీలో పటేల్ విగ్రహస్థాపన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

న్యూఢిల్లీలో పార్లమెంటువీధిలో అశోక రోడ్డు కూడలివద్ద సర్దార్ పటేల్ కాంస్యవిగ్రహస్థాపనకు ఖ్యాత ప్రభుత్వం ఆమోదించింది.

విదేశీ మారకద్రవ్య చట్ట ఉల్లంఘన నేరాలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 13

1961 ఆగస్టు మాసంలో విదేశీ మారకద్రవ్యసంబంధపు చట్టం ఉల్లంఘించిన 50 కేసుల విషయమయి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన అమలుశాఖ డైరెక్టర్ న్యాయ విచారణ జరిపి సంస్థలు, కంపెనీల యజమానులు, వాటాదారులు, వాటి డైరెక్టర్లు, ఇతరులతో సహా వివిధ నేరస్తులపయి మొత్తం రు. 33,475 లు జరిమానా విధించారు. రు. 3,000 లు విలువచేసే పాకిస్తాన్ కరెన్సీ నోట్లు స్వాధీనం చేసుకోవడం కూడా జరిగింది.

శ్రీ గౌతమ భక్తసమాజం

నారాయణ గూడా వారు ఈ నెల 14 నుండి 18 వరకు గణేశ ఉత్సవాల జరుపున్నారు.

గాళ్లవ్యాధి నిరోధక పథకం

సుమారు 10 కోట్ల పశువులకు టీకాలు

న్యూఢిల్లీ, సెప్టెం 13

గాళ్ళవ్యాధి నిరోధానికి భారత ప్రభుత్వ పథకం క్రింద టీకాలు వేయదగిన మొత్తం 1816 లక్షల పశువులలో ఇప్పటివరకు 997.85 లక్షల పశువులకు టీకాలువేశారనీ పరిషత్ మూడవప్రణాళిక యొక్క మూడవ సంవత్సరాంతానికల్లా దేశం అంతటికీ యీ సౌకర్యాన్ని విస్తరించ డానికయి తీవ్రకృషిచేయవలసి వున్నదనీ న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర గాళ్ళవ్యాధి నిరోధకసమితి 14వ సమావేశంలో పశుసంరక్షణశాఖ కమీషనరు శ్రీ ఎల్. సహాయ్ తెలియజేశారు.

ఆయన యీ క్రింది విషయాలను కూడా తెలిపారు. రెండవ ప్రణాళికాకాలంలో యీ పథకం క్రింద 987.85 లక్షల పశువులకు టీకాలు. వేశారు సుమారు 1780 లక్షల ఔన్సుల టీకాలమందు తయారు చేశారు. గాళ్ళవ్యాధి నిరోధక ప్రధాన పథకం క్రింద జరగవలసినవని మైసూరు, ఆంధ్రప్రదేశ్. మహారాష్ట్ర హిమాచల ప్రదేశ్. ఢిల్లీకి దాపునగల గ్రామీణ ప్రాంతాలలో పూర్తిఅయింది. బీహార్ లో యీ పని యీ మాసాంతంనాటికి పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.

రెండవ ప్రణాళికాకాలములో ఉత్తరప్రదేశ్-నేపాల్, బీహారు-నేపాల్, పశ్చిమ బెంగాల్-నేపాల్ అస్సామ్-భూటాన్, పంజాబ్-పశ్చిమ పాకిస్తాన్, గుజరాత్-పశ్చిమ పాకిస్తాన్‌ల సరిహద్దులలో మొత్తం 18 టీకాలు వేసే కేంద్రాలు నెలకొల్పారు.

మూడవ ప్రణాళికా కాలములో యీగాళ్ళ వ్యాధి నిరోధక పథకం గుజరాత్ మణిపూర్, త్రిపురా నేపాలులకు విస్తరింపబడుతుంది.

సోవియట్ వ్యతిరేక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, సెప్టెం 13

సోవియట్ యూనియన్ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించినందుకు ఆక్షేపణ సూచనగా యిక్కడ 700 మంది సోవియట్ రాయబార కార్యాలయము ముందు ప్రదర్శన జరిపారు. నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్ ఈ ప్రదర్శనల నేర్పాటుచేసింది.

నవంబర్ 20న ఢిల్లీకి జపాన్ ప్రధాని రాక

భారత ప్రభుత్వ ఆహ్వానంపై

న్యూఢిల్లీ, సెప్టెం 13

నవంబర్ 20వ తేదీన నాలుగు రోజులకాలంపైప్రధానిహాయాటో ఇకెడా న్యూఢిల్లీకి వస్తున్నాడు. వీరిని భారత ప్రభుత్వం మరియు ప్రధాని నెహ్రూ ఆహ్వానించారు. ఇకెడా నవంబర్ 16వ తేదీన కలకత్తా వచ్చి పాకిస్తాను వెళ్లుతారు. అక్కడినుండి 20 నవంబర్‌న ఢిల్లీకి వస్తాడు.

తారాసింగ్ సూర్యదేవ్‌ల ఆరోగ్య స్థితి

అమృతసర్, సెప్టెం 13

యోగరాజ్ సూర్యదేవ్ నిరశన దీక్షబూని నేటి 30 వ రోజు ఈతని పరిస్థితి మరింతగా చెడిపోయి నేడు ఆందోళనను కల్గిస్తున్నది. కొంతమనస్తిమితం గూడా తప్పింది.

నిరశన దీక్షలోగల అకాలీ నాయకుడు తారాసింగ్ స్థితి గూడా ఆందోళన కరంగాఉన్నది. ఈతన్ని పోలీసులు దేవాలయంలోకి ప్రవేశించి అరెస్టు చేస్తారన్న అనుమానముతో అకాలీలు లాభ్‌చంద్ అను హిందూ పహల్వాన్‌ను కాపలా పెట్టారు.

లియోపాల్డువిల్లికి హామర్‌షెల్డు రాక

లియోపాల్డువిల్లి, సెప్టెం 13

సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డు ఇక్కడికివచ్చాడు. నిమానాశ్రయంవద్ద కాంగోప్రధాని ఆదౌలా.ఉపప్రధాని గిజెంగా స్వాగతం చెప్పారు.

.....

జలధకానదిపైఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెం 13

భూటాన్ నుండి పశ్చిమ బెంగాల్‌లోనికి ప్రవహించే జలధకా నదిజలాల ఉపయోగంలోనికితేవడంపై భూటాన్ భారత ప్రభుత్వాల మధ్య ఒక ఒప్పందము కుదిరింది. దీనిపై డాముకట్టబడి భూటాన్, పశ్చిమ బెంగాల్‌ల ఉపయోగార్థం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది.

విదేశ పర్యటన విశేషాలు

ప్రధాని నెహ్రూచే మంత్రిమండలి సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 13

సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌తో తాము జరిపిన సంప్రదింపులు మరియు బెల్‌గ్రేడ్ సమావేశం వివరాలను ప్రధానినెహ్రూ తమమంత్రి మండలి సభ్యులకు నేడు తెలిపారని భావింపబడుచున్నది. నిన్న కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి సమావేశంలోను తాష్కెంట్ నుండి ఢిల్లీకి రాగానే పత్రికా ప్రతినిధులతోనుతమమాస్కో పర్యటనగూర్చి తెలిపిన అంశాలే నేడు మంత్రిమండలి సమావేశంలో వివరించారని భావించ బడుతున్నది.

సంత్‌సింగ్ మృతి

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఇథియోపియాలో భారతప్రభుత్వ మాజీ రాయబారి సర్దార్ సంత్‌సింగ్ మరణించారు. వీరివయస్సు 79 సంవత్సరాలు.

లాహోర్‌కు నేపాల్ రాజు ప్రయాణం

కరాచి, సెప్టెం 13

నేపాల్ రాజు మహేంద్ర రాణి రత్న నేడు లాహోర్‌కు వెళ్లారు. ప్రస్తుతం వీరు పాకిస్థాన్ పర్యటనలో ఉన్నారు.

సెంట్రల్ రైల